www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 13 | గురువారం | 13 ఆగస్టు, 2026



## వాగు దాటితేనే వైద్యం!

### ప్రసవ వేదనకు ముందే గర్భిణికి వరద కష్టం

- తీవ్ర కడుపునొప్పితో ఆస్పత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు
- భారీ వర్షాలతో పొంగిన వాగు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని డోలీలో వాగు దాటించిన గ్రామస్థులు



**ప్రజానావ, ఆదిలాబాద్ బ్యూరో:** ఒకవైపు ఎనిమిది నెలల గర్భం.. మరోవైపు కడుపునొప్పితో తీవ్ర ఇబ్బంది. ఆస్పత్రికి వెళ్లాలంటే పొంగిపొర్లుతున్న వాగును దాటాల్సిన దుస్థితి. భారీ వర్షాల కారణంగా రాకపోకలు నిలిచిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లోనూ గర్భిణిని ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొమురంభీమ్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన కోడప రామేశ్వరీ రెండు రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. నొప్పి తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను అత్యవసరంగా ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో గర్భిణిని వాగు దాటించడం కుటుంబ సభ్యులకు పెద్ద సవాల్‌గా మారింది. పరిస్థితిని గమనించిన ఆశా కార్యకర్త కోడప ధర్మీబాయి గ్రామస్తుల సహకారంతో రామేశ్వరీని డోలీలో ఎక్కించి వరద ఉధృతిని దాటించారు. వాగు దాటిన అనంతరం అక్కడి నుంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది పరీక్షించి మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. భారీ వర్షాల సమయంలో వాగులు పొంగిపొర్లడంతో అత్యవసర వైద్య సేవలు పొందేందుకు మారుమూల గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఈ ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చాయి. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో గర్భిణిని డోలీలో మోసుకుంటూ వరద వాగును దాటించాల్సిన దుస్థితి నెలకొంది.

## త్వరలో జంతర్ మంతర్ సీజన్ 2

- జులై 20 పోలీసు చర్యపై అమిత్ షా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పాలి
- అడ్డంకులు సృష్టిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

6

## నీటి వాటాలపై రాజీ ప్రసక్తే లేదు




- వాటాల్లో బీఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం
- కేటీఆర్‌కు అసత్య ప్రచారం చేయడం అలవాటుగా మారింది
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్‌బాబు

2




# గోదావరి నీటిని ఒడిసిపట్టాలి

**ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర ఎత్తిపోతలు చేపట్టాలి**

- పెండింగ్ పరిహారం వెంటనే చెల్లించాలి
- ముంపు గ్రామాలపై క్షేత్రస్థాయి నివేదిక ఇవ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రానికి అందుబాటులో ఉన్న గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోసి సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిది పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశంలో వివరించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోసే క్రమంలో ఏవైనా చిన్న సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సీఎం సూచించారు. పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాలు, కొద్దిపాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ పరిహారాన్ని వెంటనే చెల్లించేందుకు కార్యాచరణ రూపొందించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదిక రూపొందించాలని తరువాయి 2లో..

## డిఫాల్ట్ రైస్ మిల్లులు స్వాధీనం!

- బకాయిలు చెల్లించని మిల్లులపై కఠిన చర్యలు
- మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించండి
- అవసరమైతే ప్రత్యేక విధానం రూపొందించండి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

2

## అనుముల హబ్.. ఫ్యామిలీ బిజినెస్!

- సీఎం సోదరులపై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా కొండల్‌రెడ్డిని ప్రకటించాలంటూ ఎద్దేవా
- రూ.200 కోట్ల లాభం ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్



**ప్రజానావ, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు భూ కుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో బుధవారం ఘాటుగా స్పందించారు. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్‌రెడ్డిని ప్రకటించాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాలనే లక్ష్యంతో తాము కష్టపడి టీ–హబ్‌ను నిర్మిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. ఇది 'ఫ్యామిలీ రన్.. ఫ్యామిలీ డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయ్‌మెంట్' అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరు ఉంటే చాలు.. ఎలాంటి ప్రశ్నలు లేకుండానే వందల కోట్ల విలువైన భూములు దక్కించుకోవచ్చన్నట్లుగా పరిస్థితి ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ అనే డిఫెన్స్ కంపెనీని ఏర్పాటు చేసి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు అనుముల కొండల్‌రెడ్డిని ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీగా ప్రకటించాల్సిందే' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

### యువతకు 'బిజినెస్ మోడల్' నేర్పించండి

తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఈ 'బిజినెస్ మోడల్'ను నేర్పించాలని కేటీఆర్ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందవచ్చో శిక్షణ ఇవ్వాలని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ 'మ్యాజిక్ ట్రిక్'ను కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం చేయాలని ప్రశ్నించారు. తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించాలని కేటీఆర్ ఎక్స్‌లో సెటైరికల్‌గా వ్యాఖ్యానించారు.




## కోవింద్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

- మాజీ రాష్ట్రపతి ఆత్మకథను ఆవిష్కరించిన మోదీ
- 'ఒక దేశం–ఒకే ఎన్నిక' దిశగా ఆయన కృషిని కొనియాడిన ప్రధాని

**న్యూఢిల్లీ:** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. కోవింద్ జీవిత అనుభవాలు, ఆయన ఎదుర్కొన్న సవాళ్లు దేశ యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయని మోదీ అన్నారు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్యం, సమాజానికి ఈ ఆత్మకథ చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'నాకు కోవింద్ చాలాకాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ఆయన ఇచ్చిన తరువాయి 2లో..

# పేదల ఇంటి కల నెరవేర్చండి

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- ప్రధాని ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద ఒకేసారి లక్ష్యాన్ని కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి వినతి



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (పీఎంఏవై–జీ) కింద తెలంగాణకు 11,56,915 ఇళ్లను ఒకేసారి మంజూరు చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. తెలంగాణలో 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించినట్లు వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.
అర్హుల జాబితాకు సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలను ఏడాది క్రితమే పూర్తి చేసినప్పటికీ.. కేంద్రం నుంచి ఇళ్ల లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో గత 12ఏళ్లుగా పేదల ఇళ్ల నిర్మాణం నిలిచిపోవడంతో భారీగా డిమాండ్ పేరుకుపోయిందన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన 11,56,915 కుటుంబాలకు ఒకేసారి ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం సొంతంగా ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. కేంద్ర మంత్రి స్వయంగా రాష్ట్రానికి వచ్చి పీఎం ఏవై–జీ కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పొంగులేటి విజ్ఞప్తిపై శివరాజ్‌సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తదితరులు ఉన్నారు.



## జేపీసీకి ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు

- విపక్షాల నిరసనలు, నినాదాల మధ్య లోక్‌సభ నిర్ణయం
- 31మంది సభ్యులతో సంయుక్త కమిటీ ఏర్పాటు
- శీతాకాల సమావేశాల్లో నివేదిక
- మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్న నిబంధన చూపించాలి: కిరణ్ రిజిజు

6

# డిఫాల్ట్ రైస్ మిల్లులు స్వాధీనం

- బకాయిలు చెల్లించని మిల్లులపై కఠిన చర్యలు
- మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించండి
- అవసరమైతే ప్రత్యేక విధానం రూపొందించండి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



ప్రజానావ, హైదరాబాద్: సివిల్ సప్లయిస్ శాఖకు బకాయిలు చెల్లించకుండా డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్ల నుంచి బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా డిఫాల్ట్ చేసి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. బకాయిల వసూళ్లకు స్పష్టమైన విధానాన్ని రూపొందించి, కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్ ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### బకాయిలే ప్రధాన లక్ష్యం

రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా బకాయిలు చెల్లించకుండా తప్పించుకునే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మిల్లర్లు చేసే బ్లాక్‌మెయిల్‌ను ఎంతమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. ధాన్యం అధికంగా ఉత్పత్తి అయ్యే ప్రాంతాలను ఎంపిక చేసి, ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో గోదాముల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. గోదాముల నిర్మాణానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు.

## సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ భేటీ

- ఆర్మీరిట్రీమెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి
- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా ంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానులంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిట్రీమెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా ంద్రాల్లో యువతకు శిక్షణ ంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞాన వికాసానికి కేంద్రాలు

**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**




ప్రజానావ, హైదరాబాద్ : గ్రంథాలయాలు జ్ఞానాన్ని అందించడంతోపాటు విద్య, పరిశోధన, మేధో వికాసానికి కీలక కేంద్రాలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ఆధునిక డిజిటల్ సాంకేతికతను గ్రంథాలయాలు విస్తృతంగా వినియోగించుకోవడంతోపాటు వాటి మౌలిక విలువలు, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం, ఢిల్లీ లైబ్రరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో గవర్నర్ ఆయనకు నివాళులర్పించారు. దేశంలో గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి డాక్టర్ రంగనాథన్ చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. 'ఎల్ఐఎస్ ఎడ్యుకేషన్ ఇన్ అలైన్‌మెంట్ విత్ ఎన్ఈపీ–2020' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సును గవర్నర్ ప్రారంభించారు. అలాగే పునరుద్ధరించిన లెక్చర్, సెమినార్ హాల్‌ను ప్రారంభించారు. జ్ఞాన సమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర రోజురోజుకూ విస్తరిస్తోందని శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా పుస్తకాలతోపాటు ఈ–లైబ్రరీలు, డిజిటల్ వనరులు, ఆధునిక సమాచార సాంకేతికతను విద్యార్థులు, పరిశోధకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ పుస్తక పఠనం, జ్ఞానాన్వేషణ, గ్రంథాలయ సంస్కృతికి ఉన్న ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని అన్నారు. డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు జాతీయ విద్యా విధానం–2020కు అనుగుణంగా గ్రంథాలయ విద్యను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, దేశ యువతకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రగతికి యువతే చోదకశక్తి అని, భవిష్యత్ భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని, బాధ్యతాయుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచించారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ నిజాయితీ, కరుణ, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉన్న గ్రంథపాలకులకు, పుస్తక ప్రేమికులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సౌర తుపాన్ల నుంచి వ్యోమగాములకు కవచం

**కేప్ కెనావెరల్:** చంద్రుడు, అంగారక గ్రహంపై భవిష్యత్తులో చేపట్టే దీర్ఘకాలిక మానవ యాత్రలకు సౌర తుపాన్ల నుంచి రక్షణ కల్పించే 'ఆస్ట్రోరాడ్' రేడియేషన్ వెస్ట్ కీలకంగా మారనుంది. 2022లో నాసా నిర్వహించిన ఆర్టెమిస్–1 ప్రయో గంలో మానవ శరీర ఆకృతితో రూపొందించిన 'జోహార్' నమూనాపై ఈ వెస్ట్‌ను పరీక్షించారు. మరో నమూనా 'హెల్గా'ను రక్షణ కవచం లేకుండా పంపి రేడియేషన్ స్థాయిలను పోల్చారు. తీవ్రమైన సౌర తుపాన్ల పరిస్థితుల్లో ఆస్ట్రోరాడ్ వెస్ట్ రేడియేషన్ ముప్పును 40 నుంచి 60 శాతం వరకు తగ్గించగలదని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఊపిరితిత్తులు, కడుపు, ఎముక మజ్జ వంటి రేడియేషన్‌కు ఎక్కువగా గురయ్యే కీలక అవయవాలకు రక్షణ కల్పించేలా దీనిని రూపొందించారు. చంద్రుడిపై వారాలు, నెలలపాటు వ్యోమగాములు ఉండే భవిష్యత్తు మిషన్లతోపాటు సుదీర్ఘమైన అంగారక యాత్రల్లోనూ ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడనుంది. ప్రస్తుతం వెస్ట్ బరువును తగ్గించి, రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే మార్గాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.

## అందరికీ ఆదర్శప్రాయం సర్వాయి పాపన్న జీవితం

**పాపన్న బీసీల జాతిరత్నమని పద్మారావు గౌడ్ కితాబు**

ప్రజానావ, సికింద్రాబాద్ : సర్దార్ సర్వాయి పాపన్న వెనుకబడిన కులాల వారిలో ఆత్మ స్థైర్యం నింపి అందరికీ అదర్శప్రాయునిగా నిలిచారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న పేరిట రూపొందిన చలన చిత్రం లోని పాటను సికింద్రాబాద్ లోని తన నివాసంలో తీగుళ్ళ పద్మారావు గౌడ్ బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి, తన పోరాట పటిమతో సర్వాయి పాపన్న అందరినీ సంఘటితం చేసిన తీరు ప్రశంసనీయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని భావి తరాలకు చాటడం ద్వారా వారిలో మంచి స్ఫూర్తిని కలిగించాల్సి ఉందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.



సినీ నిర్మాత లింగంపల్లి వెంకటేశ గౌడ్, రంగ ప్రముఖుడు రామ కృష్ణా గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీటి వాటాలపై రాజీ ప్రసక్తే లేదు

- వాటాల్లో బీఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం
- కేటీఆర్‌కు అసత్య ప్రచారం చేయడం అలవాటుగా మారింది
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణ నీటి వాటా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాల విషయంలో తెలంగాణకు తీవ్ర నష్టం చేసిందని ఆరోపించారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా కోసం బలంగా వాదిస్తామని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని శ్రీధర్‌బాబు మండిపడ్డారు. సొంత ప్రభుత్వ హయాంలో జరిగిన విషయాలను విస్మరించి తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కేటీఆర్ చెబుతున్న లెక్కలకు ఎలాంటి ఆధారాలు లేవని విమర్శించారు.

### భూ కేటాయింపుపై లెక్కలు చెప్పండి

భూముల కేటాయింపుల విషయంలోనూ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షల చొప్పున కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.1.50 కోట్ల చొప్పున కేటాయించిందని వివరించారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.50 కోట్లకు కేటాయించామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని కేటీఆర్‌కు సూచించారు. తమ ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగానే భూముల కేటాయింపులు చేపడుతోందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హిల్ట్ పాలసీతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని కేటీఆర్‌కు హితవు పలికారు.

### తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం

నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎలాంటి రాజీ ఉండదని శ్రీధర్‌బాబు మరోసారి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటా కోసం గట్టిగా పోరాడతామని చెప్పారు. తమ ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపించవద్దని కేటీఆర్‌కు సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న 'గోబెల్స్ ప్రచారం'ను ప్రజలు నమ్మడం లేదని శ్రీధర్‌బాబు అన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు.

## అంబర్‌పేట్‌లో 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

- అక్రమంగా తరలిస్తున్నారన్న అనుమానంతో అశోక్ లేలాండ్ వాహనం తనిఖీ
- వాహనంతో ఉన్న వ్యక్తి పరారీ
- ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు

ప్రజానావ, హైదరాబాద్: అంబర్‌పేట్ గోల్నాక ధర్మకాటా వద్ద అక్రమంగా తరలిస్తున్నారన్న అనుమానంతో సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ సీఆర్ఓ కార్యాలయానికి చెందిన సీడీఎస్‌టీ ఎం. వసంతకుమారి, అంబర్‌పేట్ సర్కిల్ ఏసీఎస్ఓ కార్యాలయానికి చెందిన ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ రెహమాన్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు గోల్నాక ధర్మకాటా వద్ద టీజీ11టీ0799 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేపట్టారు. తనిఖీలో వాహనంలో సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. అయితే తనిఖీ సమయంలో వాహనంతో ఉన్న వ్యక్తి అక్కడి నుంచి పరారైనట్లు అధికారులు తెలిపారు. వాహనాన్ని, అందులోని పీడీఎస్ బియ్యాన్ని అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనానికి సంబంధించిన వ్యక్తిని ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ రిజ్వాన్ అలీగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, 1955లోని సెక్షన్ 6–ఏ కింద స్వాధీనం చేసుకుని భద్రపరిచేందుకు ఆజామాబాద్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్–VIకి తరలించారు. పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఇది టీఎస్‌పీడీఎస్ (కంట్రోల్) ఆర్డర్–2016లోని క్లాజ్ 17(ఈ)కు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు.

## గోదావరి నీటిని ఒడిసిపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. తక్షణ ప్రభావానికి గురయ్యే గ్రామాలకు ముందుగా పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీటిని నింపే అవకాశం ఉంటుందని తెలిపారు.

### సమగ్ర అధ్యయనం చేయాలి

గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంచే అంశంపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించాలని సూచించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో ప్రస్తుతం నీటిని నిల్వ చేయడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ విషయంలో ఎన్‌డీఎస్ఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ పలు లోపాలు ఉన్నట్లు గుర్తించామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. దీనిపై ఎన్‌డీఎస్ఏతో సంప్రదింపులు జరిపి తదుపరి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు.

# జస్టిస్ వర్మపై ఆరోపణలు నిజమే

- నగదు మూలంపై వివరణలో స్పష్టత లేదు
- ఆధారాల పరిరక్షణలోనూ లోపాలు
- విచారణలో తప్పించుకునే ధోరణి
- లోక్‌సభ స్పీకర్ ఏర్పాటు చేసిన కమిటీ నిర్ధారణ

**న్యూఢిల్లీ:** న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలోని స్టోర్‌రూమ్‌లో భారీగా నగదు లభించిన వ్యవహారంపై దర్యాప్తు చేసిన లోక్‌సభ స్పీకర్ ఏర్పాటు చేసిన కమిటీ కీలక నిర్ధారణకు వచ్చింది. జస్టిస్ వర్మపై వచ్చిన మూడు ప్రధాన ఆరోపణలూ రుజువైనట్లు తేల్చింది. నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోవడం, ఘటనకు సంబంధించిన కీలక ఆధారాలను పరిరక్షించడంలో విఫలమవడం, విచారణ సందర్భంగా తప్పించుకునే ధోరణితో సమాధానాలు ఇవ్వడం వంటి ఆరోపణలు నిర్ధారణ అయినట్లు పేర్కొంది. జస్టిస్ వర్మ అధికారిక నివాసంలోని స్టోర్‌రూమ్‌లో లభించిన నగదుకు సంబంధించి ఆయన ఇచ్చిన వివరణను కమిటీ పరిశీలించింది. నగదు ఎవరిది? అక్కడికి ఎలా వచ్చింది? దాని మూలమేంటి? అనే అంశాలపై ఆయన నుంచి సమర్థించదగిన వివరణ రాలేదని పేర్కొంది. స్వతంత్ర అధికారుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలతో ఆయన వివరణను పోల్చి చూసినప్పుడు అది అసంతృప్తికరంగా, తప్పించుకునే ధోరణిలో ఉన్నట్లు కమిటీ అభిప్రాయపడింది. నగదు లభించిన స్టోర్‌రూమ్‌ను చట్టబద్ధంగా సీల్ చేసి, తదుపరి పరిశీలనకు ముందే అక్కడి కీలక ఆధారాలను భద్రపరచాల్సి ఉన్నప్పటికీ అలా జరగలేదని కమిటీ గుర్తించింది. అంతేకాకుండా ఆ గదిలోని పరిస్థితులు కూడా మారిపోయినట్లు పేర్కొంది. దర్యాప్తు సమయంలో ఆధారాలను కాపా డాల్సిన బాధ్యతకు ఇది విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ నుంచి ఆశించిన నిజాయితీ, పారదర్శకత, సంస్థాగత బాధ్యత కనిపించలేదని కమిటీ వ్యాఖ్యానించింది. స్వతంత్ర అధికారుల వాంగ్మూలాలు, ఇతర పత్ర ఆధారాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఆయన వివరణ ఆరోపణలను సమర్థంగా ఖండించే స్థాయిలో లేదని పేర్కొంది. విచారణ సందర్భంగా ఆయన సమాధానాల్లోనూ తప్పించుకునే ధోరణి కనిపించిందని తెలిపింది.

### పార్లమెంట్‌కు నివేదిక సమర్పణ

న్యాయమూర్తులపై దర్యాప్తు చట్టం కింద లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ తన నివేదికను బుధవారం లోక్‌సభ, రాజ్యసభల్లో సమర్పించింది. రెండు సంపుటాలుగా ఉన్న నివేదికలో విచారణ సందర్భంగా సేకరించిన మౌఖిక, పత్ర ఆధారాలను పొందుపరిచారు. కమిటీ తన నివేదికను గత మేలోనే స్పీకర్‌కు సమర్పించినట్లు సమాచారం. జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలని దాదాపు 200 మంది ఎంపీలు ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయన ఇప్పటికే రాజీనామా చేశారు. అయితే కేంద్ర న్యాయశాఖ ఆయన రాజీనామాను ఇప్పటివరకు అధికారికంగా నోటిఫై చేయలేదు. దీంతో పార్లమెంట్ ద్వారా ఆయనను తొలగించే ప్రక్రియకు ప్రస్తుత పరిస్థితుల్లో పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది.

### అగ్నిప్రమాదంతో వెలుగులోకి..

2025 మార్చి 14 రాత్రి జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. మంటలను అదుపు చేసేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బంది స్టోర్‌రూమ్‌లో కాలిపోయిన కరెన్సీ నోట్లను గుర్తించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో నగదు మూలం, యాజమాన్యంపై తీవ్ర వివాదం చెలరేగింది.

## సీజేపీ వ్యవహారంపై విచారణకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ:** 'కాక్‌రోచ్ జన్‌తా పార్టీ' (సీజేపీ)తో సంబంధం ఉన్న వ్యక్తుల కార్యకలాపాలు, నకిలీ న్యాయవాదులు, బోగస్ న్యాయ డిగ్రీలపై దర్యాప్తు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), సీబీఐ నుంచి స్పందన కోరింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ (మెయిటీ) ను కూడా ప్రతివాదిగా చేర్చారు. మేలో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ చేసిన వ్యాఖ్య నేపథ్యంలో సీజేపీ ఏర్పడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. అనంతరం నీట్–యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై జెన్–జీ ఉద్యమాన్ని ఆ పార్టీ చేపట్టినట్లు వివరించారు. ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహానాలతో కూడిన ధర్మాసనం మంగళవారం పిటిషన్‌ను పరిశీలించింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రాజా చౌదరి స్వయంగా వాద నలు వినిపించారు. న్యాయ విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేసిన మౌఖిక వ్యాఖ్యలను ఎంపిక చేసి ఎడిట్ చేసి మీమ్స్, వీడియోలు, మిమిక్రీ, రాజకీయ బ్రాండింగ్, ఇతర వాణిజ్య కం టెంట్‌గా ప్రచారం చేస్తున్నారని పిటిషన్‌లో ఆరోపిం చారు. ముఖ్యంగా మే 15న సీజేఐ చేసిన 'కాక్‌రోచ్' వ్యాఖ్యను అసలు న్యాయపరమైన సందర్భం నుంచి వేరు చేసి వాణిజ్య ప్రయోజనాలకు వినియోగిం చారని పేర్కొన్నారు.

### న్యాయవ్యవస్థ గౌరవానికి భంగం

కోర్టు వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై సంబంధిత వ్యక్తులు, సంస్థల కార్యకలాపాలను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే న్యాయవ్యవస్థపై న్యాయబద్ధమైన విమర్శలు, ప్రజాస్వామ్య భిన్నాభిప్రాయాలు, వ్యంగ్యం, భావప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగ పరిరక్షణ కొనసాగాలని పిటిషన్‌లో స్పష్టం చేశారు.

## బాలాఘాట్‌లో అంతుచిక్కని వ్యాధి కలకలం

- జ్వరం, దద్దుర్లు.. కిడ్నీలపై ప్రభావం
- ఏడుగురు చిన్నారుల మృతి
- మరణాలకు కారణమేంటో తేలక ఆందోళన
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారమివ్వాలి: దిగ్విజయ్ సింగ్

**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని గిరిజన ప్రాబల్య బాలాఘాట్ జిల్లాలో గుర్తుతెలియని వ్యాధి కలకలం రేపుతోంది. జ్వరం, దద్దుర్లు, రక్తహీనత, డీహైడ్రేషన్, కిడ్నీ దెబ్బతినడం వంటి లక్షణాలతో జూన్ చివరి నుంచి ఇప్పటివరకు కనీసం ఏడుగురు చిన్నారులు మృతి చెందినట్లు ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం వెల్లడించారు. బిర్సా అభివృద్ధి మండల పరిధిలోని ఆదోరి, మచ్చుర్దా పంచాయతీ, బొండారి, కుండేకాసా తదితర గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. తాజాగా జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ మూడేళ్ల బాలిక ప్రియాంక మృతి చెందింది. ఆగస్టు 9న ఆసుపత్రిలో చేర్చిన ఆమె మరుసటి రోజే కన్నుమూసింది. చిన్నారికి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని జిల్లా ఆసుపత్రి సివిల్ సర్జన్ డా.నిలయ్ జైన్ తెలిపారు. జూన్ 26 నుంచి ఆగస్టు 6 మధ్య బొండారి, కుండేకాసా గ్రామాలకు చెందిన ఆరుగురు చిన్నారులు మృతి చెందినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పరేశ్ ఉప్పలవ్ తెలిపారు. మృతుల్లో 13 ఏళ్ల లామానిన్ ధుర్వే, ఏడాది వయసున్న సహిల్ ధుర్వే, ఏడాది తొమ్మిది నెలల పూజా ధుర్వే, ఐదేళ్ల సచిన్ మార్కం, నాలుగేళ్ల ప్రీతి మార్కం, నాలుగేళ్ల అరవింద్ ధుర్వే ఉన్నారు. సోమవారం మరో చిన్నారి కూడా మృతి చెందినట్లు సమాచారం ఉన్నప్పటికీ.. అధికారులు దానిని ఇంకా ధ్రువీకరించలేదు.

### కారణమేంటో తెలియదు

జబల్‌పూర్ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర విష్ణోయ్ నేతృత్వంలో చిన్నారుల వైద్య నిపుణులు, స్థానిక వైద్య బృందాలు బాధితులకు పరీక్షలు నిర్వహించాయి. అయినప్పటికీ వ్యాధికి అసలు కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. బాధితుల్లో రక్తహీనత, డీహైడ్రేషన్, కిడ్నీ దెబ్బతినడం, జలుబు, జ్వరం, ఎగ్జిమా, ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌తోపాటు శరీరంపై అసాధారణ దద్దుర్లు కనిపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. వ్యాధికి కారణమవుతున్న సూక్ష్మజీవిని గుర్తించేందుకు బాధితుల నుంచి జీవ నమూనాలను సేకరించి పుణెలోని ప్రయోగశాలకు పంపారు.

### సీఎం జోక్యం చేసుకోవాలి: దిగ్విజయ్

చిన్నారుల మరణాలపై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌కు లేఖ రాశారు. గిరిజన ప్రాంతమైన బిర్సా బ్లాక్‌లో కలుషిత నీరు, అంటువ్యాధుల కారణంగా వారం రోజుల్లో 11మంది చిన్నారులు మృతి చెందినట్లు తనకు సమాచారం ఉందని పేర్కొన్నారు. 100 మందికిపైగా చిన్నారులు జిల్లా ఆసుపత్రిలో చేరారని.. వారిలో 40 నుంచి 50 మంది పరిస్థితి విషమంగా ఉందని లేఖలో తెలిపారు. బాధిత గ్రామాల్లో ఆరోగ్యశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్య నిపుణులు పర్యటించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని దిగ్విజయ్ సింగ్ కోరారు. మృతి చెందిన ప్రతి చిన్నారి కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న చిన్నారులను నాగ్‌పూర్, రాయ్‌పూర్ లేదా భోపాల్‌కు ఎయిర్‌లిఫ్ట్ చేసి, వారి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు.

## కోవింద్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి' అని మోదీ పేర్కొన్నారు. 'ఒక దేశం–ఒకే ఎన్నిక' దిశగా రామ్‌నాథ్ కోవింద్ చేసిన కృషిని ప్రధాని ప్రశంసించారు. ఈ అంశంపై ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించేందుకు దోహదపడతాయని అన్నారు. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే అయినప్పటికీ, వాటి ఫలితంగా ఆయన సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికి చెందుతుందనే సందేశాన్ని 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్' అనే పుస్తక శీర్షిక ప్రతిబింబిస్తోందని మోదీ వివరించారు. అందుకే ఈ పుస్తకానికి ఆ పేరు పెట్టడం ఎంతో సముచితమని పేర్కొన్నారు.

### షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

ప్రధాని మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్‌పై జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండి అని సూచించారు.



## డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగా
# యువత ముందుకు సాగాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఆరోగ్యవంతమైన సమాజం కోసం 'రన్ ఫర్ హెల్త్'లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- పెద్దపల్లి ఐడీఓసీలో కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజానావ, పెద్దపల్లి :** డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామాలను జీవితంలో భాగంగా చేసుకొని యువత ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం, డ్రగ్స్ రహిత యువతే లక్ష్యంగా సెప్టెంబర్ 27న నిర్వహించనున్న నాలుగో కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు, వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి శారీరక వ్యాయామాలను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు చురుకైన జీవనశైలిని కొనసాగించవచ్చని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

### డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగా

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి సానుకూల కార్యకలాపాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ నడక, పరుగు, వ్యాయామం వంటి వాటిని జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. హాఫ్ మారథాన్‌లో యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, కేఆర్‌సీఏ అధ్యక్షులు పసుల మహేష్, మహిపాల్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలకు కాంగ్రెస్ సర్కార్ ద్రోహం

- గిరిజనుల భూములు గుంజుకునే ప్రయత్నం
- ఎస్టీ కార్పొరేషన్ నిధులు ఖర్చు చేయడం లేదు
- లగచర్లలో గిరిజనులకు బేడీలు ఎందుకు?
- జాబ్ సీకర్స్ కాదు.. జాబ్ క్రియేటర్స్ కావాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



**ప్రజానావ, సిద్దిపేట :** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పేరుతో బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా గిరిజన యువతకు తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు రాజ్యాధికారాన్ని అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం గిరిజనుల భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఐసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట జిల్లా చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత ఉద్యోగాల కోసం వెతికే స్థాయి నుంచి పదిమందికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. గిరిజన యువతకు సబ్సిడీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకునేలా టీఐసీసీఐ మార్గదర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన అభివృద్ధికి వందల కోట్ల రూపాయల సబ్సిడీలు అందించి యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామని హరీశ్‌రావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడంతో పాటు అనేక గురుకులాలను నిర్మించి నాణ్యమైన విద్యను అందించామని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచామని, దీంతో ఎంతోమంది గిరిజన యువత డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి స్థానిక పాలనలో భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ల్యాప్స్ కాకుండా మరుసటి ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా చట్టాన్ని తీసుకొచ్చామని, సుమారు ఆరు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చామని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అసెంబ్లీలో తాము ప్రశ్నించినప్పుడు ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెప్పిందని, అయితే అందులో కేవలం రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆ నిధులు కరెంట్ బిల్లులు, ఫ్యాన్లు, వాహనాలకే సరిపోయాయని విమర్శించారు. ఒక్క గిరిజన యువకుడికి కూడా ఉపాధి కల్పించేలా నిధులను వినియోగించలేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గుంజుకుని పేదలను రోడ్డున పడేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. లగచర్లలో భూములు ఇవ్వబోమని ప్రశ్నించినందుకు లంబాడీ గిరిజనులను జైలుకు పంపి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల భూములను లాక్కుని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డికి కట్టబెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. బడ్జెట్‌లో ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిలో సగం కూడా ఖర్చు చేయడం లేదని, యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పినా ఉద్యోగాల భర్తీ కనిపించడం లేదని అన్నారు. గిరిజన యువత వ్యాపార రంగంలో రాణించాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ అవసరమని సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన రమేష్ నాయక్ అనే గిరిజన యువకుడు లండన్‌లో 16 హోటళ్లు స్థాపించి విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగిన ఉదాహరణను ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీ–ప్రైడ్ ద్వారా సహకారం పొందిన సురేష్ నాయక్ హైదరాబాద్‌లో హార్లిక్స్ బర్త్‌డే కేకులు తయారు చేస్తూ పెద్ద కంపెనీలతో పోటీ పడుతున్నారని తెలిపారు. ఇలాంటి విజయగాథల నుంచి గిరిజన యువత స్ఫూర్తి పొందాలని అన్నారు. గిరిజన యువతకు జరుగుతున్న అన్యాయాలపై టీఐసీసీఐ కేవలం సహకారం అందించే సంస్థగానే కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రెజర్ గ్రూప్‌గా కూడా పనిచేయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయించేందుకు కృషి చేయాలని కోరారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ గిరిజనుల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఎస్టీ యువతీ యువకులు టీఐసీసీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సంస్థలో సభ్యులుగా చేరి నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తులో గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని హరీశ్‌రావు సూచించారు.



## నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ మహేష్ బీ. గితే

**ప్రజానావ, వేములవాడ:** నేరాల నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డులు, పెట్రోలింగ్, పాత నేరస్తులపై నిఘాను సమీక్షించారు. సైబర్, గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయాలని, మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్ఐ మోతీలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలి

- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి
- భద్రత, పార్కింగ్ సహా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ప్రజానావ, ములుగు ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా సుందరీకరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్, గట్టమ్మ వద్ద ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించి, గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చేపడుతున్న బారికేడింగ్, వీవీఐపీ వేచి ఉండే టెంట్, భద్రతా ఏర్పాట్లతో పాటు పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పైలాన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా సుందరీకరించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న పైలాన్ పనులతో పాటు సమావేశ మందిరం, స్టేట్ బోర్డు ఛాంబర్, జిల్లా కలెక్టర్ ఛాంబర్, వివిధ కార్యాలయ గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నాటికి అవసరమైన అన్ని పనులను పూర్తి చేసి కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. పర్యటనకు సంబంధించిన ప్రతి ఏర్పాటును సమన్వయంతో చేపట్టి ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డీఎస్పీ రవీందర్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ములుగు తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగమ శాస్త్ర నిబంధనల మేరకే
# రాజన్న ఆలయ అభివృద్ధి

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమ శాస్త్ర నిబంధనలు, భక్తుల మనోభావాలకు అనుగుణంగానే కొనసాగుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆలయ అభివృద్ధిపై శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని అధికారులు, అర్చకులతో కలిసి ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల వివరాలను పీఠాధిపతికి వివరించారు. గర్భాలయం, మహామండపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చడం లేదని, భక్తులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం సుమారు రూ.250 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 55 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 1973లో నిర్మించిన శిఖరాన్ని శిలామయంగా పునర్నిర్మించి, భక్తులకు దూరం నుంచే దర్శనమయ్యేలా సుమారు నాలుగు అడుగుల మేర ఎత్తు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్ర నిబంధనలు, పీఠాధిపతుల సూచనల మేరకు పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు దేవాదాయ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. ఆలయ ప్రాచీనతను కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.



## సామాజిక అంశాలపై
# విద్యార్థులకు అవగాహన

- మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం చైతన్యం
- సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రజానావ, కామారెడ్డి :** బిచ్చుకుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలు, మైనర్లపై జరిగే నేరాలు తదితర సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బిచ్చుకుంద ఎస్ఐ జి. రాజు సూచనలతో ఏఎస్ఐ డి. దేవరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. సాయిలు మాటలు, పాటల ద్వారా విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరినీ గుడ్డిగా నమ్మి మోసపోవద్దని సూచించారు. జీవితంలో మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుపై దృష్టి సారించాలని, చిన్నపాటి పొరపాట్లు కూడా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు ఫోన్ చేయాలని, మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే 1908కు తెలియజేయాలని, షీ టీమ్ సేవల కోసం 8712686094 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ షీ టీమ్ సిబ్బంది పీసీ అనిల్, డబ్ల్యూపీసీ జి. పార్వతి, కళాశాల ప్రిన్సిపాల్ కొర్రి అశోక్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లకు అవకాశమున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

- బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ
- కొత్త అసెస్‌మెంట్లపై దృష్టి సారించాలి
- బల్దియా కమిషనర్ టీ. వెంకన్న



**ప్రజానావ, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో పన్ను వసూళ్లకు అవకాశమున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ బకాయిలను సమర్థవంతంగా వసూలు చేయాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతి, కొత్త అసెస్‌మెంట్లు, పెండింగ్ బకాయిలు తదితర అంశాలపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిళ్ల వారీగా పన్నుల వసూళ్ల పరిస్థితి, అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అసెస్‌మెంట్ వారీగా పన్నుల వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. భారీగా పన్ను బకాయిలు ఉన్న ఆస్తుల వివరాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, బకాయిల వసూళ్లకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కొత్తగా నిర్మించిన భవనాలకు సంబంధించి ఆన్–అసెస్‌మెంట్లు, అండర్–అసెస్‌మెంట్లను గుర్తించి సక్రమంగా పన్నులు విధించాలని సూచించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ)లో పేర్కొన్న వివరాల ఆధారంగా అసెస్‌మెంట్ చేసి పన్నులు విధించాలని, ఎలాంటి అండర్–అసెస్‌మెంట్‌కు అవకాశం లేకుండా చూడాలని కమిషనర్ స్పష్టం చేశారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు తమ పరిధిలోని ఆస్తులు, పన్నుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు, సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. పన్నులు, ఆస్తి అసెస్‌మెంట్లు తదితర అంశాలపై కార్యాలయాలకు వచ్చే నగరవాసులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ జోనా కొత్త అసెస్‌మెంట్లు, పన్నుల వసూళ్ల పురోగతిపై వివరాలు వెల్లడించారు. కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో 613, ఖాజీపేట సర్కిల్ పరిధిలో 1,215 కొత్త అసెస్‌మెంట్లను గుర్తించగా, మొత్తం 1,828 అసెస్‌మెంట్లలో 464 అసెస్‌మెంట్లకు సంబంధించిన పన్నులను వసూలు చేసినట్లు తెలిపారు. అనంతరం చేయూత పింఛన్ దరఖాస్తుల పురోగతిపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. సర్కిళ్ల వారీగా దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియపై డిప్యూటీ కమిషనర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలో సుమారు 13 వేల చేయూత పింఛన్ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్‌ఓలు శ్రీనివాస్, బాకం సంతోష్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి మార్గం లక్ష్మణ్ సస్పెండ్

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్లలో ఇటీవల జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్న మార్గం లక్ష్మణ్‌పై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినం దుకు లక్ష్మణ్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీకి సంబంధించిన అన్ని బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

## అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర



**ప్రజానావ, సిరిసిల్ల:** కల్లుగీత కార్మికుల సమస్యలు, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలును కోరుతూ చేపట్టిన "అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర" బుధవారం సిరిసిల్లకు చేరింది. పెన్షన్ రూ.4 వేలకు పెంపు, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు, కాటమయ్య రక్షణ కవచం అందరికీ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మద్దతు తెలిపారు.

## 13 నుంచి ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే ఎరువులు

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారానే ఈ నెల 13 నుంచి మండలంలో ఎరువుల పంపిణీ చేపడుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లలో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, ఫార్మర్ ఐడీ, ఈ–కేవైసీ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. యాప్‌లో భూముల వివరాలు రాకపోతే యాడ్/క్లెయిమ్ ల్యాండ్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, సాగు చేసే పంటల ఆధారంగా ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బుకింగ్ పూర్తయ్యాక వచ్చే క్యూఆర్ కోడ్ లేదా టోకెన్ నంబర్ ద్వారా ఎరువులు పొందే వెసులుబాటు ఉంటుందన్నారు. రైతులకు ఏవైనా సందేహాలుంటే స్థానిక ఏఈఓ లేదా ఎరువుల డీలర్లను సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్‌పై అధికారులు చర్యలు

- టెండర్ గడువు ముగియడంతో షట్టర్లు సీజ్
- భారీగా పోలీసుల మోహరింపు



**ప్రజానావ, పెద్దపల్లి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో అధికారులు కఠిన చర్యలకు దిగారు. టెండర్ గడువు ముగిసినప్పటికీ దుకాణాలను ఖాళీ చేయకుండా కొనసాగిస్తున్న వ్యాపారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసిన అధికారులు ఎట్టకేలకు షాపుల షట్టర్లను సీజ్ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల టెండర్ గడువు ముగిసిన నేపథ్యంలో వాటిని ఖాళీ చేయాలని అధికారులు ఇప్పటికే ఐదుసార్లు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులకు సంబంధిత దుకాణదారుల నుంచి స్పందన లేకపోవడంతో అధికారులు బుధవారం చర్యలకు పూనుకున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య చర్యలు చేపట్టారు. షట్టర్ల సీజ్ ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుండగా అధికారులు ఒక్కో దుకాణం షట్టర్‌ను సీజ్ చేస్తూ ముందుకు సాగారు. టెండర్ గడువు ముగిసిన తర్వాత కూడా దుకాణాలను ఖాళీ చేయకుండా కొనసాగించడంపై అధికారులు గతంలోనే పలుమార్లు హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో విషాదం

### బాలింత ఆత్మహత్య..
### ఆసుపత్రి ప్రాంగణంలో ఉరేసుకుని బలవన్మరణం

**ప్రజానావ, మునుగోడు :** నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విషాద ఘటన చోటుచేసుకుంది. మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన మమత (27) అనే బాలింత ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎనిమిది రోజుల క్రితం ప్రసవం కోసం నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో చేరిన మమతకు ముగ్గురు ఆడపిల్లల తర్వాత ఇటీవలే మగబిడ్డ జన్మించాడు. అయితే బుధవారం తెల్లవారుజామున ఎవరూ గమనించని సమయంలో వార్డు నుంచి బయటకు వచ్చిన ఆమె పోస్టుమార్టం గది సమీపంలో తన చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన కొద్ది రోజులకే మమత ఆత్మహత్యకు ఎందుకు పాల్పడిందనే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# డీ లిమిటేషన్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు!

భారత దేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు కూడా గందరగోళం సృష్టించి బయపటడడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు.

EDITORIAL

కాలనుగుణంగా నడుచుకోవడం..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం పాలకుల కర్తవ్యం. శ్రీరాముడంతటి వాడు ప్రజల మనసెరిగి పాలన చేశారు. పూర్వం రాజులంతా అలాగే నడుచుకునే వారు. అలాకాకుండా పీడించిన వారు చరిత్రలో కనుమరుగయ్యారు. నిరంకుశంగా పాలించిన వారు సైతం చరిత్ర లేకుండా పోయారు. భారత దేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు డా గందరగోళం సృష్టించి బయపటడడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు. జంతర్‌మంతర్ ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు. మరో వైపు పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేస్తు న్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా టమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీతో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించిం ది. అందు జార్ఖండ్‌పై జవాబ్‌దో అంటూ ఎదురుదాడికి దిగారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును పత్రికలు, ఛానల్లు కవర్ చేస్తూ... తమవంతు బాధ్యతను నిర్వహిస్తున్నాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయను కున్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా మోడీ వ్యూహం సిద్ధం చేసుకున్నారని అంతా భావించారు. నిజానికి ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ బృందం రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెట్టించిన ఉత్సా హంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆప్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడు గురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళ నాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా టమినుంచి వైదొలగిన డీఎంతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో డా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఎన్‌డిఏ మద్దతుదారులంతా భావించారు. కానీ ఇలా తలకిందులు అవుతుదని వారు డా భావించి ఉండరు. బహుశా మోడీ కూడా ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. అంతా తాను అనుకున్నట్లుగా సజావుగా సాగిపోతుందని అనుకుని ఉంటారు. నిజానికి పార్లమెం ట్ ప్రారంభం రోజే మోడీ సభకు హాజరై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కాక్రోచ్ పార్టీ ఉద్యమంతో అంతా తలకిందులయ్యింది. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, మోదీని అవహే ళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం వంటివన్నీ మోదీ నాయకత్వాన్ని నిలదీస్తూ వచ్చాయి. ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం కూడా ఓ రకంగా ఎదురుదెబ్బగానే భావించాలి. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలో చనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. ఇప్పుడు దాని ప్రభావం తోనే జార్ఖండ్‌లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే దీనివెనక ఎవరి హస్తం ఉందన్న ఆరా తీస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పాలకులు ప్రజల మనసెరిగి ప్రవర్తించాలి. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా సాగా లి. ఇప్పటికైనా విద్యార్థుల ఆందోళనలను సానుల దృక్పంథంతో పరిశీలి స్తే, సమస్యను పరిష్కరిస్తే మంచిది. ఇదొక్కటే కాదు.. అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. నిరుద్యోగం, వైద్యరంగం, అధిక ధరలు, వంటివాటిని యుద్ధప్రాతిపదిక పరిష్కరించాలి. డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది వలం రాజకీయ పార్టీలకు సం బంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల సంఖ్య పరిమితం చేయడం మంచిది. ఎంపీ లు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేవూ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోడీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.

డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది వలం రాజకీయ పార్టీలకు సం బంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల సంఖ్య పరిమితం చేయడం మంచిది. ఎంపీ లు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేవూ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోడీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.

# ఎల్‌నినో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దు
- తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలి
- తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత.
- వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ప్రజానావ, ఖమ్మం : ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం, నీటి సంరక్షణ తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు, మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. రెండు, మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం కొనసాగుతుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జలమట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని, వ్యవసాయ అవసరాలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దుతిరుగుడు, పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పప్పుధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని రైతులను కోరారు. సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని, అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని, అంగీకరించిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులు కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి ముందుకు వచ్చేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, నీటి సంరక్షణ తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో ఇరిగేషన్ సీఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, ఇతర అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

ప్రజానావ, సిద్దిపేట : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేటలో బుధవారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ గ్రౌండ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. వేలాది మంది విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావం పెరగాలని, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. వందేమాతరం గీతానికి ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ విభీషణ్ రెడ్డి, తుంగ కనకయ్య, రాంగోపాల్ రెడ్డి, నత్తి మల్లేష్, ఖమ్మం వెంకటేశం, రజనీకర్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, పద్మ, ఉమారెడ్డి, సుభాష్ రెడ్డి, భిక్షపతి, బాసంగారి వెంకట్, కాసనిగొట్టు సంతోష్, మీడియా ఇన్‌చార్జి గోనె మార్కండేయులు, విద్యార్థులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ కాలనీలో పనులు వేగవంతం చేయాలి

- అర్హులైన వారికే ఇళ్లు.. లబ్ధిదారుల జాబితాపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- నిర్మాణాల్లో చిన్న లోపాలను వెంటనే సరిచేయాలి
- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



ప్రజానావ, సూర్యాపేట : హుజూర్‌నగర్ రామస్వామిగుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ కాలనీ జీ ప్లస్ వన్ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, నిర్మాణాల్లో చిన్నచిన్న లోపాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వెంటనే సరిచేయాలని సూచించారు. మోడల్ కాలనీలోని ఇళ్లను కలెక్టర్ పరిశీలించి ప్రతి బ్లాక్‌ను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఇళ్లలో గుర్తించిన లోపాల వివరాలతో జాబితా రూపొందించి, వాటిని వెంటనే సరిదిద్దేలా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇళ్లతో పాటు కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. కాలనీ ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్టామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా పనులను ముందుకు తీసుకెళ్లాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా ఇళ్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రాథమికంగా 1,805 మంది అర్హులైన లబ్ధిదారులతో జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అర్హత లేని వారి పేర్లు ఉంటే తొలగించి, నిజమైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, పీడీ హౌసింగ్ జబ్బర్ అహ్మద్, తహసీల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ పంటలను సాగు చేస్తున్న రైతుల పొలాలను పరిశీలించారు. రెండు ఎకరాల్లో విభిన్న రకాల పంటలను సాగు చేస్తున్న రైతు పాశం వెంకటరెడ్డిని కలెక్టర్ అభినందించారు. ఆయన పొలంలో సాగు చేస్తున్న బీర, మిర్చి, బెండకాయ, వంకాయ, సొరకాయ, దోస, బంతిపూల పంటల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒకే రకం పంట సాగు చేసి నష్టపోయే బదులు విభిన్న రకాల పంటలను సాగు చేయడం ద్వారా నిరంతరం ఆదాయం పొందుతూ లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. పొలంలో సాగు చేస్తున్న పంటలు, అనుసరిస్తున్న సాగు పద్ధతులు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. 30 గుంటల్లో సాగు చేసిన మిర్చి పంట ద్వారా సుమారు 10 టన్నులు, బీర ద్వారా 4 టన్నులు, బంతిపూల ద్వారా టన్నున్నర నుంచి 2 టన్నుల వరకు, బెండకాయ, దోస పంటల ద్వారా మరో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు కలెక్టర్‌కు వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా విభిన్న పంటలు సాగు చేయడం ద్వారా ఏడాది పొడవునా ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన సాగు విధానాలను కలెక్టర్ అభినందించారు. అలాగే శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పారుపల్లి శ్రీనివాసరావు 'శ్రీశ్రీ' సంపూర్ణ సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న ఐదు ఎకరాల డ్రాగన్ ఫ్రూట్ తోటను కూడా కలెక్టర్ పరిశీలించారు. రైతుతో మాట్లాడి పంట దిగుబడి, అంతర పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అంతర పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని రైతుకు సూచించారు. అదేవిధంగా పొలం గట్ల వెంట వివిధ రకాల చెట్లను నాటి వాటి ద్వారా అదనపు ఆదాయాన్ని పెంపొం దించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఏడీఏ రవి, ఎంఏఓ స్వర్ణ, తహసీల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ఉచ్చుకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బలి

- అక్రమ వేటగాళ్ల కోసం గాలిస్తుండగా విషాదం
- ముగ్గురిపై కేసు.. పాల్వంచ సీఐ దర్యాప్తు
- నవీన్ మృతిపై మంత్రి సీతక్క సంతాపం

ప్రజానావ, బూర్గంపాడు : వన్యప్రాణుల వేట కోసం అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు ఓ అటవీ శాఖ ఉద్యోగి ప్రాణాలను బలిగొంది. వేటగాళ్లు విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారన్న సమాచారంతో అటవీ ప్రాంతంలో తనిఖీలకు వెళ్లిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగకు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందారు. బూర్గంపాడు మండలం నకిరేపేట గ్రామ పరిధిలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. నకిరేపేట పరిధిలో కొందరు వ్యక్తులు వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారన్న సమాచారం అటవీ శాఖ అధికారులకు అందింది. దీంతో డీఆర్వో కురుసం అనార్కలి ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్, ఇతర సిబ్బంది సంఘటనా ప్రాంతానికి వెళ్లారు. వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను గుర్తించి, సంబంధిత వ్యక్తుల కోసం గాలిస్తున్న సమయంలో నవీన్ ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహం ఉన్న తీగకు తగిలినట్లు అటవీ శాఖ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. విద్యుత్ ప్రవాహం ఉన్న తీగకు తగలడంతో నవీన్ తీవ్ర విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు సమాచారం. అక్రమ వేటను అడ్డుకునే విధుల్లో భాగంగా అటవీ ప్రాంతానికి వెళ్లిన ఉద్యోగి ప్రాణాలు కోల్పోవడంతో అటవీ శాఖలో విషాదం నెలకొంది. నవీన్ మృతికి కారణమైన విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబులపై అటవీ శాఖ అధికారులు బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి నవీన్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డీఆర్వో కురుసం అనార్కలి పోలీసులను కోరినట్లు తెలిసింది. అటవీ శాఖ ఫిర్యాదు మేరకు బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పాల్వంచ సీఐ సతీష్ దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ తీగల ను ఎక్కడి నుంచి ఏర్పాటు చేశారు, విద్యుత్ సరఫరా ఎలా అందింది, వేట కోసం వాటిని ఎవరు ఏర్పాటు చేశారు, ఘటన సమయంలో అక్కడ ఎవరెవరు ఉన్నారనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలను ఉచ్చులుగా ఏర్పాటు చేయడం ప్రమాదకరంగా మారుతోంది. వన్యప్రాణులతోపాటు అటవీ సిబ్బంది, పశువు లు, స్థానికుల ప్రాణాలకు ఇవి ముప్పుగా పరిణమిస్తున్నాయి. అక్రమ వేటను అరికట్టేందుకు వెళ్లిన అటవీ శాఖ ఉద్యోగే కరెంట్ ఉచ్చుకు బలికావడం ఆందోళన కలిగిస్తోంది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ మృతిపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నవీన్ మృతికి దారితీసిన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసే వారిని గుర్తించి అడ్డుకోవడంతోపాటు విధి నిర్వహణలో అటవీ సిబ్బంది భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.







# కంటి సర్జరీల సంఖ్యను పెంచాలి

- పల్లెల్లో అవగాహన శిబిరాలతో కంటి వైద్యంపై అపోహలు తొలగించాలి
- 60 శాతం మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగడం సంతోషకరం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజానావ, సిద్దిపేట : సిద్దిపేటలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత విస్తరించి, సర్జరీల సంఖ్యను పెంచాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సూచించారు. బుధవారం ఆయన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న కంటి పరీక్షలు, సర్జరీలు, రోగులకు అందుతున్న సౌకర్యాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో హరీశ్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు. సర్జరీల కోసం ఎదురుచూస్తున్న వారికి ధైర్యం కల్పించడంతో పాటు ఆపరేషన్ పూర్తయిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేటకు ఎల్వీ ప్రసాద్ వంటి ప్రతిష్టాత్మక కంటి ఆసుపత్రి రావడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని, నెలకు 450 మందికి పైగా సర్జరీలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో 60 శాతం మంది పేదలకు పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగడం ఎంతో సంతోషకరమన్నారు. ఆసుపత్రి ఏర్పాటుతో వంద మందికి పైగా ఉపాధి లభించడం కూడా ఆనందంగా ఉందన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కంటి వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. తాను ఆసుపత్రిని సందర్శించిన రోజునే 28 సర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా వైద్యులను హరీశ్‌రావు అభినందిం చారు. హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి దీటుగా సిద్దిపేట శాఖలోనూ సర్జరీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వసతులు, సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సర్జరీలపై ప్రజల్లో అనేక భయాలు, అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు పల్లెల్లో ప్రత్యేక కంటి వైద్య శిబిరాలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్థిక స్థోమత లేక సర్జరీలు చేయించుకోలేని నిరుపేద వృద్ధులను గుర్తించి వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఆపరేషన్లు కూడా చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన కంటి వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.



## సింగరేణి ఆస్తులను కాపాడిన సెక్యూరిటీ సిబ్బందికి జీఎం ప్రశంసలు

- సామగ్రి తరలింపును చాకచక్యంగా అడ్డుకున్న సిబ్బందికి ఘన సన్మానం

ప్రజానావ, మందమర్రి: బెల్లంపల్లి నుంచి తరలిస్తున్న సింగరేణి సామాగ్రిని మందమర్రి ఏరియాలో చాకచక్యంగా పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బందిని ఏరియా జీఎం రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. సంస్థ ఆస్తుల పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన కె. శ్రీనివాసరావు (ఇంటెలిజెన్స్ గార్డు), సంజయ్ కుమార్ దాస్ (జూనియర్ ఇన్స్పెక్టర్), సాగ శ్రీనివాస్ (మురళి మెయిన్ పవర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు), వెంకటేశ్వర్ రెడ్డి (సెక్యూరిటీ అధికారి)లను శాలువాలు, బహుమతులతో సత్కరించి అభినందించారు. సంస్థ ఆస్తుల పరిరక్షణలో సిబ్బంది చూపిన అప్రమత్తత, చాకచక్యాన్ని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సింగరేణి ఆస్తులను కాపాడిన సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని జీఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. సంస్థ ఆస్తుల పరిరక్షణకు సెక్యూరిటీ సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాలను వెంటనే ప్రకటించాలి

- 2025–26 లాభాల్లో కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలి
- కాంట్రాక్టు కార్మికులకు రూ.25 వేల ఏకమొత్తం ఇవ్వాలి: టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కమిటీ




ప్రజానావ, రెబ్బెన : సింగరేణి కాలరీస్ సంస్థకు 2025–26 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రకటించాలని సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. సంస్థకు వచ్చిన మొత్తం లాభాల్లో ఎలాంటి మినహాయింపులు లేకుండా 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని కోరింది. గోలేటిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం బెల్లంపల్లి ఏరియా కమిటీ సమావేశం వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి రూ.6,394 కోట్ల నికర లాభం వచ్చినప్పటికీ, అందులో రూ.4,034 కోట్లను అభివృద్ధి నిధుల పేరుతో పక్కన పెట్టి, మిగిలిన రూ.2,360 కోట్లలో 34 శాతం మేర రూ.802 కోట్లను మాత్రమే కార్మికులకు లాభాల వాటాగా చెల్లించారని తెలిపారు. దీంతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ ఏడాది సంస్థకు వచ్చిన మొత్తం లాభాలపై ఎలాంటి మినహాయింపులు లేకుండా 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు రూ.25 వేల చొప్పున ఏకమొత్తంగా చెల్లించాలని కోరారు. హైదరాబాద్‌లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రస్తుత కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమావేశం డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో కార్మికులు, మాజీ కార్మికుల నుంచి అదనపు రుసుములు వసూలు చేస్తున్నారని, ఈ విధానాన్ని వెంటనే అరికట్టాలని నాయకులు కోరారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆనుముల సత్యనారాయణ, కేంద్ర కమిటీ సభ్యులు సంపతి తిరుపతి, ఓరం కిరణ్, ఏరియా కార్యదర్శి కైత స్వామి, ఏరియా నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

బలముల ప్రేమ్ కుమార్



ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో : దేశ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆవిర్భవించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ 90వ వార్షికోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1936 ఆగస్టు 12న ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదని, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాన విద్యా హక్కు కోసం తొమ్మిది దశాబ్దాలుగా పోరాడుతున్న చారిత్రాత్మక ఉద్యమమని కొనియాడారు. చదువు, పోరాటం, త్యాగం, సేవ అనే నినాదంతో విద్యార్థులను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ఆగస్టు 12, 13 తేదీల్లో జరిగే ఈ వేడుకల్లో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు, విద్యార్థి నాయకులు, మాజీ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందిస్తూ, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులను నియంత్రించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల సాధన, సామాజిక మార్పు కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు.

# హత్యా రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

- వెంగళ వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వెంకటేశం హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తేవాలి
- బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం.. కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి





ప్రజానావ, సిరిసిల్ల : వెంగళ వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కే తారక రామారావు పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేస్తున్నదని ఆరోపించారు. సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్.. ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యా యం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయంగా తమను ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలని, రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చ ని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువు లుగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని కేటీఆర్ అన్నారు. "రాజకీయ లబ్ధి కోసం అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసే స్థాయికి రాజకీయాలు దిగజారడం అత్యంత బాధాకరం. తెలంగాణ రాజకీయాల్లో దాదాపు 20 ఏళ్లుగా తాను ఉన్నానని, ఇంత దిగజారిన, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయాన్ని ఎప్పుడూ చూడలేదని" కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

### అసలు సూత్రధారులను గుర్తించాలి..

వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనని, అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా, వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వారిలో ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు పంపించి, మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, తదుపరి చర్యలు పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులపై ఏమైనా ఒత్తిళ్లు ఉంటే వాటి మూలా లను కూడా వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశం కుటుంబం నివసిస్తున్న ఇల్లు ఇబ్బందికర పరిస్థి తుల్లో ఉందని కేటీఆర్ తెలిపారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినప్పటికీ, నెలల తరబడి తిప్పించుకున్నారని అన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు కేటీఆర్ వెల్లడించారు. "కుటుంబానికి ఇల్లు మంజూరు చేయండి. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి ఉంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున మేమే ఇల్లు నిర్మించి ఇస్తాం. మీరు మా ప్రయత్నానికి అడ్డుగా ఉండొద్దని కలెక్టర్‌కు చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు.

### కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే

తాను కేవలం సిరిసిల్ల ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా, ఆ కుటుంబానికి మాట ఇచ్చిన సోదరుడిగా బాధ్యత తీసుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని స్పష్టం చేశారు. వెంకటేశం కుమార్తె ప్రస్తుతం 11 ఏళ్ల వయసులో, ఐదో తరగతి చదువుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆ బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. ఆమె మేజర్ అయిన తర్వాత ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. "ఆమె పదో తరగతి తర్వాత ఏం చదువుకోవాలనుకున్నా, ఆమె చదువు కొనసాగించే బాధ్యత కూడా నేను తీసుకుంటాను. ఆ తల్లికి ఈ విషయంలో మాట ఇచ్చాను" అని కేటీఆర్ తెలిపారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా బీఆర్ఎస్ పార్టీ తరఫున అందించినట్లు చెప్పారు.

### రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలి

ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా, ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కేటీఆర్ పోలీసు అధికారులను కోరారు. "దయచేసి ఇందులో రాజకీయాలు అవసరం లేదు. దీని వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా వారిని బయటకు తీసుకురండి. బాధిత కుటుంబానికి న్యాయం చేయండి" అని ఆయన పోలీసులను కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా కేటీఆర్ ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచా లని కోరారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయక త్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

### గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను..

అధికారం శాశ్వతం కాదని... చేసిన మంచి పనులు కలకాలం నిలిచి పోతాయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ... నాడు బీఆర్ఎస్ పాలన లో ముఖ్యమంత్రి గా కేసీఆర్ పెద్దలకు మంచి చేసే కార్యక్రమాలను రూపొందించారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా పథకాలు అమలు చేశారు. అందు లో భాగం గానే కంటి చూపు విషయం లో ప్రజలు శ్రద్ధ తీసుకోవాలని ఉద్దేశం తో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం సరైంది కాదన్నారు. కేసిఆర్ పాలనలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలను ఆదుకున్నామని గుర్తు చేశారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, నాఫ్స్ క్యాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందేలా పనిచేయాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అవసరాలకు అనుగుణంగా సిబ్బంది నియామకం, సర్దుబాటు పూర్తి చేయాలి
- ఆసుపత్రుల్లో పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- పెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష



ప్రజానావ, పెద్దపల్లి : జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను అవసరాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని తెలిపారు. వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి. ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోడిగ్రేడబుల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా వ్యర్థాలను సురక్షితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వైద్య సేవల సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర,డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యలపై వినతి

ప్రజానావ, గంభీరావుపేట: విజయ రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంఘ నాయకులు బుధవారం గంభీరావుపేట మండల తహసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని వాటిని ప్రభుత్వపరంగా పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపే తాన్ని చేస్తూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు దొంతుల శ్రీహరి, ఎర్ర సత్యనారాయణ, దోసల మధు, మిట్ట పల్లి దేవేంద్రం, బద్రుద్దీన్ ఖాన్, సంపత్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, కె శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరవేణి శ్రీనివాస్, రాజు, పాశం తిరుపతి రెడ్డి, ప్రసాద్, శనిగరపు రాజు, శివకుమార్, బాలకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ రాజర్షి షా

ప్రజానావ, ఆదిలాబాద్ : విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్ర సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ హాల్‌లో జిల్లాలోని 176 కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, మండల విద్యాశాఖాధికారులతో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు సమర్థవంతంగా కృషి చేయాలని సూచించారు. ప్రాప్రతి నెల 26వ తేదీన పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేయాలని తెలిపారు. అలాగే ప్రతి నెల 27వ తేదీన మండల విద్యాశాఖాధికారుల సమక్షంలో మండల స్థాయి సమీక్ష నిర్వహించాలని సూచించారు. ప్రతి నెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి సమీక్షకు హాజరయ్యే ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలకు సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ నివేదికలను తప్పనిసరిగా తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్, సీఎంఓ తిరుపతి, నిఖిల్, వెంకటేష్, నికిత తదితరులు పాల్గొన్నారు.

# యువత తమ హక్కులను తెలుసుకోవాలి

- సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలి
- చట్టాలపై అవగాహన కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్
- అంబేద్కర్ నగర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం 2026




ప్రజానావ, సిరిసిల్ల : యువత తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవిస్తూ సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం – 2026 సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఏ పి.లక్ష్మణాచార్రి సమన్వయంతో జాగృతి స్కీం 2025 లో భాగంగా సాధికారిత యువత అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతోజు భాస్కర్ మాట్లాడుతూ యువతలో చట్టపరమైన అవగాహన, హక్కులు – బాధ్యతలపై చైతన్యం, న్యాయ సహాయం పొందే విధానం, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జాగృతి స్కీం 2025 ద్వారా యువతను న్యాయపరంగా, సామాజికంగా, బాధ్యతాయుతంగా సాధికారులను చేయడం, వారికి న్యాయ సేవలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ రమాదేవి, లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు కుంట శ్రీనివాస్, అరుణ రాఘవపురం, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ మోర శైలజ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడ్వాయిలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

ప్రజానావ, కామారెడ్డి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడ్వాయిలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎల్లారెడ్డి–కామారెడ్డి ప్రధాన రహదారితో పాటు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడె రవీందర్‌రావు, మండల అధ్యక్షుడు వెలమ సంతోష్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘర్ హర్ తిరంగా ర్యాలీ

ప్రజానావ, గంభీరావుపేట: ఘర్ హర్ తిరంగా ర్యాలీ బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రతి వ్యక్తి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, సర్పంచ్ పొన్నాల మహేష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జమున, ఉపాధ్యక్షులు నర్సింలు, ఎలేందర్, కార్యదర్శి స్వామి, కోశాధికారి నాగరాజుగౌడ్, సర్వోత్తమ్, ఆంజనేయులు, దేవేందర్ యాదవ్, గంట అశోక్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# గాజాలో మళ్లీ ఇజ్రాయెల్ డ్రోన్ దాడి

- శాంతి ప్రయత్నాల వేళ హమాస్ కమాండర్ లక్ష్యంగా దాడి
- ఆగస్టు 3 తర్వాత ఇదే తొలి లక్షిత దాడి.. నలుగురికి గాయాలు



**కైరో:** గాజాలో శాంతి ప్రయత్నాలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ మరోసారి లక్షిత దాడికి పాల్పడింది. ఉత్తర గాజాలోని బీట్ లాహియా నగరంలో హమాస్ కమాండర్‌గా పేర్కొన్న ఓ వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని బుధవారం డ్రోన్ దాడి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే దాడిలో అతడు మరణించాడా? లేదా అన్నది స్పష్టం చేయలేదు. ఆగస్టు 3 తర్వాత ఇజ్రాయెల్ ప్రకటించిన తొలి లక్షిత దాడి ఇదే కావడం గమనార్హం. గాజాలో శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ ఒప్పంద ప్రతిపాదనను ప్రకటించారు. ఇందులో భాగంగా లక్షిత దాడులను నిలిపివేయాలని సూచించారు. హమాస్ ఆయుధాలను విడిచిపెట్టేందుకు అంగీకరించినప్పటికీ.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. హమాస్ పూర్తిగా నిరాయుధీకరణకు అంగీకరించే వరకు ఒప్పంద నిబంధనలను ఆమోదించబోమని స్పష్టం చేశారు. బీట్ లాహియాలో దాడికి గురైన వ్యక్తి గుర్తింపును ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించలేదు. అతడి పరిస్థితిపైనా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అయితే షిఫా, నాసర్ ఆసుపత్రుల అధికారులు బుధవారం నలుగురు గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆగస్టు 1 నుంచి గాజాలో 45 మంది మరణించినట్లు అక్కడి ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### గోలాన్‌పై కొలంబియా నిర్ణయాన్ని ఖండించిన టర్కీ

ఇదిలా ఉండగా.. గోలాన్ హైట్స్‌పై ఇజ్రాయెల్ సార్వభౌమాధికారాన్ని గుర్తిస్తూ కొలంబియా తీసుకున్న నిర్ణయాన్ని టర్కీ తీవ్రంగా ఖండించింది. ఈ నిర్ణయం ఇజ్రాయెల్ ఆక్రమణను చట్టబద్ధం చేసే ప్రయత్నమని ఆరోపించింది. 1967 మధ్యప్రాచ్య యుద్ధంలో ఇజ్రాయెల్ గోలాన్ హైట్స్‌ను స్వాధీనం చేసుకుని 1981లో తనలో విలీనం చేసుకుంది. అయితే ఐక్యరాజ్యసమితి మాత్రం ఇప్పటికీ ఈ ప్రాంతాన్ని సిరియాలో భాగంగానే పరిగణిస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలి పదవీకాలంలో గోలాన్ హైట్స్‌పై ఇజ్రాయెల్ సార్వభౌమాధికారాన్ని గుర్తించిన తొలి దేశంగా అమెరికా నిలిచింది. తాజాగా కొలంబియా కూడా ఆ నిర్ణయాన్ని తీసుకున్న రెండో దేశంగా మారింది.

### కువైట్‌లో ఉగ్రదాడి కుట్ర భగ్నం

మరోవైపు కువైట్‌లో కీలక సంస్థను లక్ష్యంగా చేసుకుని జరగాల్సిన ఉగ్రదాడి కుట్రను భగ్నం చేసినట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్)తో సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ కువైట్ పౌరుడిని దాడికి ముందే అరెస్టు చేసినట్లు తెలిపింది. పేలుడు పదార్థాల తయారీతోపాటు డ్రోన్లను నడిపించడంలో అతడికి శిక్షణ ఉన్నట్లు వెల్లడించింది. అయితే అతడు లక్ష్యంగా చేసుకున్న కీలక సంస్థ వివరాలను అధికారులు వెల్లడించలేదు.

# జేపీసీకి ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

- విపక్షాల నిరసనలు, నినాదాల మధ్య లోక్‌సభ నిర్ణయం
- 31మంది సభ్యులతో సంయుక్త కమిటీ ఏర్పాటు
- శీతాకాల సమావేశాల్లో నివేదిక
- మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్న నిబంధన ఒక్కటైనా చూపించాలి: కిరణ్ రిజిజు
- మైనారిటీ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలపై తీవ్ర ప్రభావం: కేసీ వేణుగోపాల్



**న్యూఢిల్లీ:** విదేశీ విరాళాల నియంత్రణ (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లు–2026పై మరింత లోతైన పరిశీలనకు పార్లమెంట్ సంయుక్త కమిటీ (జేపీసీ)కి పంపాలని నిర్ణయించారు. ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్య బుధవారం లోక్‌సభ ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. బిల్లును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేయగా.. మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంటున్న నిబంధన ఏదో చూపించాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సవాల్ చేశారు. ఎఫ్‌సీఆర్‌ఏ సవరణలతో మైనారిటీ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ ఆరోపించారు. విదేశీ నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలను లక్ష్యంగా చేసుకునేలా బిల్లులో నిబంధనలు రూపొందించారని విమర్శించారు. బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ టి.ఆర్. బాలు సైతం బిల్లును వ్యతిరేకించారు. విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తీవ్రంగా ఖండించారు. మైనారిటీలకు వ్యతిరేకంగా ఉన్న నిబంధన ఏదైనా ఉంటే చూపించాలని అఖిలేశ్ యాదవ్‌ను కోరారు. బిల్లుపై ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే జేపీసీ ముందు వివరంగా ప్రస్తావించవచ్చని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎఫ్‌సీఆర్‌ఏ సవరణలను ప్రతిపాదించినట్లు స్పష్టం చేశారు. ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లును పరిశీలించేందుకు ఏర్పాటు చేయనున్న జేపీసీలో మొత్తం 31 మంది సభ్యులు ఉంటారు. ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. లోక్‌సభ సభ్యులను స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ సభ్యులను చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ నామినేట్ చేయనున్నారు. 2026 శీతాకాల సమావేశాల తొలి వారంలోని చివరి రోజునాటికి కమిటీ తన నివేదికను లోక్‌సభకు సమర్పించాల్సి ఉంటుంది.

### ఆస్తుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ

ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ కోల్పోయిన సంస్థలకు సంబంధించిన ఆస్తులను నిర్వహించడంతోపాటు, అవసరమైతే వాటిని విక్రయించేందుకు ప్రత్యేక అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం బిల్లులోని కీలక ప్రతిపాదనల్లో ఒకటి. విదేశీ విరాళాల వినియోగంపై ప్రభుత్వ పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా సవరణలు తీసుకొస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. బిల్లును జేపీసీకి పంపే తీర్మానానికి రాజ్యసభ కూడా ధ్వని ఓటుతో ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. నాగాలాండ్ సీఎం నెఫ్యూరియో, మిజోరం సీఎం లాల్దుహోమా, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కూడా బిల్లుపై ఆందోళనలు వ్యక్తం చేశారు. బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు జేపీసీకి పంపాలని వారు గతంలోనే కేంద్రాన్ని కోరారు.



## ఘాట్‌కోపర్‌లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతి

**ప్రజానావ, ముంబై:** ముంబైలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఘాట్‌కోపర్–సాకినాకా ప్రాంతంలోని చిరాగ్‌నగర్ గౌసియా చాల్ వద్ద తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి. మట్టి, రాళ్లు ఇళ్లపై పడటంతో రెండు, మూడు ఇళ్లు శిథిలాల కింద చిక్కుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మరో వ్యక్తి శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అగ్నిమాపక, బీఎంసీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ఇరుకైన వీధుల కారణంగా యంత్రాలను తరలించలేకపోవడంతో శిథిలాలను చేతులతో తొలగిస్తున్నారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# లిబియాలో డ్రోన్ దాడి.. విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్ధం

- జవియా నగరంలో పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత
- చమురు, విద్యుత్ మౌలిక వసతులే లక్ష్యంగా వరుస దాడులు
- దాడుల వెనుక ఎవరో ఇంకా స్పష్టత లేదు
- తీవ్రంగా స్పందించిన ప్రధాని ద్బీబా

**కైరో:** లిబియాలోని పశ్చిమ ప్రాంతంలో డ్రోన్ దాడులు తీవ్ర ఆందోళనకు దారితీశాయి. బుధవారం జవియా నగరంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌పై డ్రోన్ దాడి జరగడంతో భారీగా మంటలు చెలరేగి.. కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. దీంతో నగరంలోని దక్షిణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇటీవల చమురు, విద్యుత్ మౌలిక వసతులపై వరుస దాడులు జరుగుతున్న నేపథ్యంలో తాజా ఘటన లిబియాలో పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజధాని ట్రిపోలీకి సుమారు 47 కిలోమీటర్ల దూరంలో ఉన్న జవియా నగరంలో దాదాపు 2.5 లక్షల మంది నివసిస్తున్నారు. లిబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారం, ఎగుమతి టెర్మినల్, విద్యుత్ ప్లాంట్ సహా కీలక ఇంధన మౌలిక వసతులు ఇక్కడ ఉన్నాయి. విద్యుత్ సంస్థ విడుదల చేసిన దృశ్యాల్లో సబ్‌స్టేషన్ వద్ద భారీగా మంటలు, అగ్నికీలలు కనిపించాయి. సోమవారం జవియా రిఫైనరీలో ఇంధనంతో ఉన్న ట్యాంకర్‌పై డ్రోన్ దాడి జరగడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది 15 గంటలకు పైగా శ్రమించారు. వారాంతం నుంచి మంగళవారం వరకు రిఫైనరీపై పలుమార్లు దాడులు జరిగినట్లు లిబియా జాతీయ చమురు సంస్థ తెలిపింది. మంగళవారం విద్యుత్ ప్లాంట్‌పై రెండు డ్రోన్లు దాడి చేశాయి. ఒకటి అగ్నిమాపక వ్యవస్థను దెబ్బతీయగా.. మరొకటి ప్రధాన ఇంధన నిల్వ ప్రాంతానికి సమీపంలో పడి మంటలకు కారణమైంది.

### సిబ్బందిని వెనక్కి పిలిచిన జీఈ

భద్రతా పరిస్థితుల దృష్ట్యా అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ తన సిబ్బందిని విద్యుత్ ప్లాంట్ నుంచి వెనక్కి పిలిపించింది. భద్రమైన పని వాతావరణం ఏర్పడే వరకు తమ బృందాలను పంపబోమని తెలిపింది. ప్లాంట్‌లో నిర్వహణ, ఆధునికీకరణ పనులను ఆ సంస్థ చేపడుతోంది. భద్రతా కారణాలతో గతంలోనూ సిబ్బందిని ఉపసంహరించుకోవడంతో ప్లాంట్ 1,300 మెగావాట్ల సామర్థ్యంలో 700 మెగావాట్లకు పైగా ఉత్పత్తిని కోల్పోయిందని విద్యుత్ సంస్థ పేర్కొంది. పశ్చిమ లిబియాను పాలిస్తున్న ప్రధాని అబ్దుల్ హమీద్ ద్బీబా దాడులను తీవ్రంగా ఖండించారు. విద్యుత్, ఇంధన కేంద్రాలపై దాడులు తీవ్రమైన నేరమని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడికి బాధ్యులను గుర్తించి చట్టపరంగా జవాబుదారీ చేయనున్నట్లు తెలిపారు. లిబియా కొన్నేళ్లుగా ప్రత్యర్థి ప్రభుత్వాలు, సాయుధ గ్రూపుల మధ్య విభజితమై ఉంది. పశ్చిమ ప్రాంతాన్ని ద్బీబా ప్రభుత్వం, తూర్పు ప్రాంతాన్ని ఒసామా హమ్మాద్ ప్రభుత్వం పాలిస్తున్నాయి. జవియాపై స్థానిక మిలీషియా నేత మహ్మద్ బహ్రూన్ నియంత్రణ కొనసాగుతోంది. తాజా దాడుల వెనుక ఏ సంస్థ ఉందన్నది ఇప్పటివరకు స్పష్టంగా తెలియలేదు.

### హిఫ్టర్‌తో టర్కీ విదేశాంగ మంత్రి భేటీ

ఈ పరిణామాల మధ్య టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్ లిబియా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన ట్రిపోలీలో ద్బీబా, ప్రెసిడెన్షియల్ కౌన్సిల్ చైర్మన్ మహ్మద్ యూనెస్ మెన్ఫీతో భేటీ అయ్యారు. అనంతరం బుధవారం తూర్పు లిబియాలోని బెంఘాజీకి వెళ్లి శక్తిమంతమైన సైనిక కమాండర్ ఖలీఫా హిఫ్టర్‌తో సమావేశమయ్యారు. లిబియాలోని ప్రత్యర్థి వర్గాల మధ్య సంబంధాలను మెరుగుపరిచి దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో టర్కీ ప్రయత్నాలు కొనసాగిస్తోంది.



# హర్మ్యూజ్‌పై అమెరికా పట్టు!

- జలసంధిపై పూర్తి నియంత్రణ మాదే: ట్రంప్
- ఇరాన్ దిగ్బంధంతో స్తంభించిన నౌకల రాకపోకలు
- ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ఆందోళన

**వాషింగ్టన్:** హర్మ్యూజ్ జలసంధిపై అమెరికాకు పూర్తి నియంత్రణ ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ పోర్టులపై అమెరికా విధించిన దిగ్బంధం కారణంగా ఈ కీలక జలమార్గంపై తమకు ఆధిపత్యం ఏర్పడిందని పేర్కొన్నారు. 'ఇది మా నియంత్రణలోనే ఉంది.. ఇకపై కూడా అలాగే కొనసాగిస్తామని భావిస్తున్నాను' అని బుధవారం సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. ప్రపంచ చమురు వాణిజ్యంలో హోర్ముజ్ జలసంధిది అత్యంత కీలక పాత్ర. యుద్ధానికి ముందు అంతర్జాతీయంగా రవాణా అయ్యే చమురులో దాదాపు ఐదో వంతు ఈ జలమార్గం మీదుగానే తరలేది. అయితే ఇరాన్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇతర దేశాల నౌకల రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. నౌకలపై ఇరాన్ దాడులు, ఆ తర్వాత అమెరికా చేపట్టిన సైనిక చర్యలతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అమెరికా విధించిన దిగ్బంధాన్ని తొలగించడంతో పాటు తమ పలు డిమాండ్లను నెరవేర్చినప్పుడే హర్మ్యూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. అయితే దిగ్బంధం కొనసాగుతున్నప్పటికీ నౌకలపై దాడులు ఆగలేదని సమాచారం. దీంతో కీలకమైన ఈ జలమార్గంలో నెలకొన్న ఉద్రిక్తత ప్రపంచ చమురు సరఫరాపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆందోళన పెరుగుతోంది.

# డొమినోస్ ఔట్‌లెట్లపై ఎఫ్‌డీఏ కొరడా

- ముంబైలో మూడు, సతారాలో ఒక కేంద్రం లైసెన్సులు సస్పెండ్
- మహారాష్ట్రలో 104 చైన్ రెస్టారెంట్లలో తనిఖీలు.. 95 సంస్థలకు నోటీసులు

**ముంబై:** ఆహార భద్రత, పరిశుభ్రతా ప్రమాణాల ఉల్లంఘనలపై మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝుళిపించింది. డొమినోస్ పిజ్జా ఔట్‌లెట్లపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని నాలుగు కేంద్రాల ఆహార వ్యాపార లైసెన్సులను సస్పెండ్ చేసింది. జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ నిర్వహిస్తున్న ఈ కేంద్రాల్లో మూడు ముంబైలో, ఒకటి సతారా జిల్లాలో ఉన్నాయి. విలే పార్లే వెస్ట్, బోరివలి వెస్ట్, ఘాట్‌కోపర్ వెస్ట్‌లోని ఆర్–సిటీ మాల్‌లో ఉన్న డొమినోస్ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వ, తాగునీటి నాణ్యత, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, కీటక నియంత్రణ తదితర అంశాల్లో పలు లోపాలను గుర్తించారు. విలే పార్లే కేంద్రంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ప్రదర్శన, తాగునీరు, ఆహార నిల్వ, పెస్ట్ కంట్రోల్, చేతులు కడుక్కునే సదుపాయాల్లో నిబంధ నలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు అధికారులు తెలిపారు. బోరివలి కేంద్రంలో సుమారు 15 శాతం నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లు ఎఫ్‌డీఏ వెల్లడించింది. ముడి, వండిన ఆహార పదార్థాలను వేర్వేరుగా నిల్వ చేయాలని, శాకాహార, మాంసాహార పదార్థాలకు ప్రత్యేక నిల్వ ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. వంట పరికరాలు, పాత్రలను నిర్దిష్ట వ్యవధుల్లో శానిటైజ్ చేయాలని సూచించింది. ఘాట్ కోపర్‌లోని కేంద్రంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వ హణ, పెస్ట్ కంట్రోల్‌తోపాటు ఎఫ్ఐఎఫ్ఓ (ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్), ఎఫ్ఈఎఫ్ఓ (ఫస్ట్ ఎక్స్‌పైరీ ఫస్ట్ ఔట్) విధానాల అమలులో లోపాలను అధికారులు గుర్తిం చారు. సతారా జిల్లాలోని మాల్కాపూర్ డొమినోస్ కేంద్రంలో సుమారు 40 శాతం నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు ఎఫ్‌డీఏ తనిఖీల్లో తేలింది. ప్రాథమిక సదుపాయాలు, పరికరాల నిర్వహణ, పరిశుభ్రత, పెస్ట్ కంట్రోల్ తదితర అంశాల్లో లోపాలను గుర్తించిన అధికారులు.. ఆ కేంద్రం లైసెన్సును సస్పెండ్ చేశారు. ఇదే జిల్లాలోని కరాడ్‌లో సఫైర్ ఫుడ్స్ ఇండియా నిర్వహిస్తున్న మరో రెండు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల లైసెన్సులను కూడా సస్పెండ్ చేసినట్లు ఎఫ్‌డీఏ తెలిపింది. మహారాష్ట్రవ్యాప్తంగా 104 చైన్ రెస్టారెంట్ల లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చినట్లు ఎఫ్‌డీఏ వెల్లడించింది. నిబంధనల ఉల్లంఘన లకు సంబంధించి రెండు సంస్థలను వ్యాపారం నిలిపివే యాలని ఆదేశించగా.. 95 సంస్థలకు మెరు గుదల నోటీసులు జారీ చేసింది. మరో ఐదు సంస్థల ఆహార వ్యాపార లైసెన్సులను సస్పెండ్ చేసింది. డొమినోస్‌తో పాటు కేఎఫ్‌సీ, పిజ్జా హట్, మెక్‌డొనా ల్డ్స్, సబ్‌వే, బర్గర్ కింగ్, స్టార్‌బక్స్, మోంగినీస్ తదితర ప్రముఖ ఫుడ్ చైన్‌ల కేం ద్రాల్లోనూ తనిఖీలు చేపట్టారు. ఇటీవలి రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 120 ఆహార సంస్థల్లో తనిఖీలు నిర్వ హించిన ఎఫ్‌డీఏ.. 54 మెరుగుదల నోటీసులు జారీ చేసి, 11 ఆహార వ్యాపార లైసెన్సులను సస్పెండ్ చేసిం ది. మేలో ఎఫ్‌డీఏ కమిషనర్‌గా తుకారాం ముండే బా ధ్యతలు స్వీకరించిన తర్వాత హోటళ్లు, క్లబ్బులు, రెస్టా రెంట్లు, ఇతర ఆహార కేంద్రాల్లో భద్రత, పరిశుభ్రతా ప్రమాణాల అమలుపై తనిఖీలను అధికారులు ముమ్మరం చేశారు.

## రామ మందిరం సీఈఓ పోస్టుకు కొనసాగుతున్న ఇంటర్వ్యూలు

- రెండోరోజు నలుగురు అభ్యర్థులకు ఇంటర్వ్యూ
- 5,200 దరఖాస్తుల్లో 18మంది షార్ట్‌లిస్ట్
- ముగ్గురి పేర్లను సిఫారసు చేయనున్న కమిటీ

**అయోధ్య:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తొలిసారిగా పూర్తికాల సీఈఓను నియమించేందుకు నిర్వహిస్తున్న ఎంపిక ప్రక్రియలో రెండో రోజు నలుగురు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఆలయంలోని పరిపాలనా వ్యవస్థ నిర్వహణ, ప్రధాన వేడుకల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని నియంత్రించే సామర్థ్యంపై అభ్యర్థులను ప్రశ్నించినట్లు సమాచారం. బుధవారం ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో బిహార్ మాజీ డీజీపీ ప్రవేశ్ సక్సేనా ఉన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి రాజేశ్ పాండేకు రెండోసారి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇంటర్వ్యూలను పలు దశల్లో నిర్వహిస్తున్న మూడు సభ్యుల కమిటీ.. బుధవారం ప్రధానంగా ఆలయ వ్యవస్థ పనితీరు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు వేసింది. అభ్యర్థుల కుటుంబ నేపథ్యం, హిందూ మతంపై వారి విశ్వాసం తదితర అంశాలపైనా ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. అయితే అభ్యర్థుల వ్యక్తిగత అలవాట్లు, ఆహారపు పద్ధతులు, జంధ్యం ధరిస్తారా లేదా వంటి వ్యక్తిగత ప్రశ్నలు అడగలేదని వర్గాలు స్పష్టం చేశాయి.

# త్వరలో జంతర్ మంతర్ సీజన్-2

- జులై 20 పోలీసు చర్యపై అమిత్ షా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పాలి
- అడ్డంకులు సృష్టిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



**న్యూఢిల్లీ:** కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 'జంతర్ మంతర్ సీజన్–2'ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఢిల్లీలోని నరైనా ప్రాంతంలో బుధవారం నిర్వహించిన బహిరంగ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నీట్ పేపర్ లీక్ అంశంపై జంతర్ మంతర్‌లో 36 రోజుల పాటు సాగిన ఆందోళనను జులై 25న విరమించిన నేపథ్యంలో.. ఉద్యమం తదుపరి దశకు త్వరలో శ్రీకారం చుడతామని తెలిపారు. జులై 20న పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన సీజేపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లాఠీచార్జి, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్ ప్రయోగం వెనుక అమిత్ షా ఆదేశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. సీజేపీ కార్యకర్తల సమావేశానికి వేదిక దొరకకుండా అడ్డంకులు సృష్టించారని దీప్కే ఆరోపించారు. బీజేపీ ఒత్తిడి కారణంగానే తాము బుక్ చేసుకున్న బాంకెట్ హాల్ నిర్వాహకులు చివరి నిమిషంలో బుకింగ్‌ను రద్దు చేశారని పేర్కొన్నారు. అయితే సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం తమకు మరో వేదికను కల్పించిందని చెప్పారు. తమను ఎంతగా అడ్డుకుంటే ఉద్యమం అంతగా బలపడుతుందని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్ అంశంపై సీజేపీ జంతర్ మంతర్ వేదికగా 36 రోజుల పాటు దేశవ్యాప్త ఆందోళన నిర్వహించింది. ఈ ఉద్యమానికి దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువ వలంటీర్లతోపాటు ప్రతిపక్ష నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వంతో చర్చల అనంతరం జులై 25న ఆందోళనను విరమించినట్లు పార్టీ తెలిపింది.

### జార్ఖండ్ ఉద్యమానికి మద్దతు

జార్ఖండ్‌లో విద్యార్థి నేత దేవేంద్రనాథ్ మహతో ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనకు మద్దతు ఇవ్వడంపైనా సమావేశంలో చర్చించనున్నట్లు దీప్కే తెలిపారు. మహతో నిరాహార దీక్ష చేస్తున్నారని.. సీజేపీ కార్యకర్తలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో పాఠశాలల కోసం చేపడుతున్న ప్రచారాన్ని మరింత విస్తరించే ప్రణాళికలపైనా చర్చిస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి చిన్నారికి పాఠశాల విద్య అందుబాటులో ఉండాలని.. పేదరికం కారణంగా పిల్లలు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద త్రివర్ణ పతాకాలను విక్రయించే పరిస్థితి రాకూడదని దీప్కే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాలను మెరుగుపరచడమే తమ ఉద్యమంలోని ప్రధాన అంశాల్లో ఒకటని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ ఆందోళన అనంతరం సీజేపీ జాతీయ బృందాన్ని ప్రకటించింది. అభిజీత్ దీప్కేను జాతీయ కన్వీనర్‌గా నియమించింది. సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసుకుంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించే దిశగా పార్టీ ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.

## నీట్ అంశంపై చర్చకు విపక్షాలతో సంప్రదింపులు జరపండి

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లేఖ



**న్యూఢిల్లీ:** నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై విద్యార్థుల ఆందోళనలపై లోక్‌సభలో చర్చకు విపక్షాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పీకర్ ఓం బిర్లాను కోరారు. ఈ మేరకు బుధవారం స్పీకర్‌కు లేఖ రాసిన ఆయన.. చర్చకు అవసరమైనంత సమయం కేటాయించాలని, సభలో తాను పూర్తిస్థాయిలో ఉండి విపక్షం లేవనెత్తే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని తెలిపారు. నీట్ అంశంపై విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అధికార, విపక్ష పక్షాల అభిప్రాయాలు వెల్లడయ్యేలా చర్చ జరగాలని షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు సంభాషణ, చర్చలే ఏకైక మార్గాలని అన్నారు. విపక్షంతో సంప్రదించి చర్చకు అందరి సమ్మతితో సమయం కేటాయించాలని స్పీకర్‌ను కోరిన షా.. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంస్థలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. నీట్ అంశంపై సభలో సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సంకేతాన్ని ఆయన లేఖ ద్వారా ఇచ్చారు.

# జడ్జీల ఐటీ రిటర్నులపై ఢిల్లీ హైకోర్టు బ్రేక్

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల ఆదాయపు పన్ను రిటర్నుల ప్రాసెసింగ్‌ను తదుపరి ఆదేశాలు వెలువడే వరకు నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదాయపు పన్ను శాఖను ఆదేశించింది. కొత్త పన్ను విధానంలో న్యాయమూర్తులకు అందే కొన్ని అలవెన్సులకు పన్ను మినహాయింపు వర్తిస్తుందా లేదా అన్న వివాదంపై ఈ ఆదేశాలు వెలువడ్డాయి. జస్టిస్ దినేశ్ మెహతా, జస్టిస్ రాజ్‌నీశ్ కుమార్ గుప్తాలతో కూడిన ధర్మాసనం.. జులై 22, ఆగస్టు 10న రెండు ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు చట్టప్రకారం లభించే కొన్ని అలవెన్సులను ఆదాయ గణన నుంచి మినహాయించాల్సి ఉంటుందని పిటిషనర్ వాదించింది. హైకోర్టు జడ్జీల చట్టం–1954లోని సెక్షన్ 22డీ, సుప్రీంకోర్టు జడ్జీల చట్టం–1958లోని సెక్షన్ 23డీ ఇందుకు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొంది. అయితే కొత్త పన్ను విధానంలో మినహాయింపులు, డిడక్షన్లకు అవకాశం లేదని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) 2025 సెప్టెంబర్ 12న పేర్కొన్నట్లు పిటిషనర్ తెలిపింది. అధికారిక నివాసం ఉచితంగా కల్పించడం, రవాణా అలవెన్స్, సుమ్ప్చ్యువరీ అలవెన్స్, సెలవు ప్రయాణ రాయితీ (ఎల్‌టీసీ) వంటి ప్రయోజనాలకూ పన్ను మినహాయింపు వర్తించదని సీబీడీటీ అభిప్రాయపడింది.

### చట్ట నిబంధనలకే ప్రాధాన్యం..

జులై 22న ఇచ్చిన ఉత్తర్వులో.. సంబంధిత చట్టాల్లోని 22డీ, 23డీ నిబంధనలు ఆదాయపు పన్ను చట్టంలోని ఇతర నిబంధనలపై పైచేయి కలిగి ఉన్నట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని హైకోర్టు పేర్కొంది. ఈ అంశంపై సమగ్రంగా విచారణ అవసరమని స్పష్టం చేసింది. న్యాయమూర్తులు తమ రిటర్నులు లేదా సవరించిన రిటర్నుల్లో సంబంధిత అలవెన్సుల మొత్తాన్ని 'ఆదాయ స్వభావం లేని రసీదులు'గా చూపించవచ్చని తెలిపింది. అయితే తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ రిటర్నులను ప్రాసెస్

## ఏనుగుల సంరక్షణలో భారత్ అగ్రగామి

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని అడవి ఆసియా ఏనుగుల్లో 60 శాతానికిపైగా భారత్‌లోనే ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశవ్యాప్తంగా 33 ఏనుగు సంరక్షణ కేంద్రాలు, 150 శాస్త్రీయంగా గుర్తించిన కారిడార్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2021–25 సింక్రనస్ ఆల్ ఇండియా పాపులేషన్ ఎస్టిమేషన్ ప్రకారం దేశంలో 22 వేలకుపైగా అడవి ఏనుగులు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అడవులు, ఏనుగుల ఆవాసాలు, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంతోనే ఏనుగులకు భద్రత కల్పించగలమని మోదీ, కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు.

# కలల వేదికపై తొలి అడుగు

- ప్రపంచకప్ అరంగేట్రానికి భారత యువ హాకీ తారలు సిద్ధం
- గాయాలు, నిరీక్షణ, సవాళ్లను అధిగమించి జాతీయ జట్టులో చోటు
- అత్యున్నత వేదికపై సత్తా చాటాలని ఉత్సాహం



**ఆమ్‌స్టర్‌డామ్:** ఎన్నో ఏళ్ల కఠోర శ్రమ.. గాయాలు, ఎదురు దెబ్బలు.. అవకాశాల కోసం సుదీర్ఘ నిరీక్షణ.. ఇలా ఎన్నో సవాళ్లను దాటుకొచ్చిన భారత మహిళల హాకీ జట్టులోని ఐదుగురు యువ క్రీడాకారిణులు ఇప్పుడు తమ కలను సాకారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇషికా, లాల్తంత్లువాంగి, సాక్షి రాణా, శిల్పి దబాస్, సునెలిత టోప్పో తొలిసారి ప్రపంచకప్ బరిలోకి దిగనున్నారు. అత్యున్నత వేదికపై తొలి అడుగులోనే ఒత్తిడిని అధిగమించి తమ ప్రతిభను చాటాలని వీరు పట్టుదలతో ఉన్నారు. 21ఏళ్ల ఇషికా తన తండ్రి వద్ద శిక్షణ పొందుతూ హాకీలో ఎదిగింది. కెరీర్‌లో ఎదురైన గాయాలు, కఠిన పరిస్థితులు తనను మానసికంగా మరింత బలపరిచాయని ఆమె తెలిపింది. ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోవడం, తన సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవడం నేర్చుకున్నానని చెప్పింది. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచడంతో పాటు గోల్ అవకాశాలను సృష్టించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొంది.

### ఆ క్యాప్ నాకే కాదు.. మా కుటుంబానిదీ

21ఏళ్ల డిఫెండర్ లాల్తంత్లువాంగికి భారత జట్టు క్యాప్ అందుకున్న క్షణం జీవితంలో మరచిపోలేని అనుభూతి. ఆ క్యాప్ తన ఒక్కదానిదే కాదని.. తన కుటుంబం మొత్తానికి చెందిందని ఆమె పేర్కొంది. పాఠశాల విద్యతోపాటు హాకీ శిక్షణను కొనసాగించిన ఆమె.. సీనియర్ ఆటగాళ్ల నుంచి ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నానని తెలిపింది. ప్రపంచకప్‌లో రక్షణ శ్రేణిని పటిష్ఠంగా ఉంచడంతోపాటు జట్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించడమే తన లక్ష్యమని చెప్పింది.

### భయాన్ని శక్తిగా మార్చుకుంటా

19 ఏళ్ల మిడ్‌ఫీల్డర్ సాక్షి రాణాకు ప్రపంచకప్ అరంగేట్రం ఉత్సాహంతోపాటు కొంత ఉత్కంఠను కూడా కలిగిస్తోంది. అయితే ఆ భయాన్ని సానుకూల శక్తిగా మార్చుకుని మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని భావిస్తోంది. దాడి, రక్షణ విభాగాల మధ్య సమన్వయం సాధించడం ద్వారా జట్టుకు ఉపయోగపడాలని ఆమె లక్ష్యంగా పెట్టుకుంది.

### సుదీర్ఘ నిరీక్షణకు తెర

శిల్పి దబాస్‌కు ప్రపంచకప్ అవకాశం మరింత ప్రత్యేకం. సీనియర్ జాతీయ జట్టులో చోటు కోసం చాలాకాలం ఎదురుచూసిన ఆమె.. హాకీ ఇండియా లీగ్ రెండో సీజన్ తర్వాత జాతీయ శిబిరానికి ఎంపికైంది. తల్లి, తండ్రి, సోదరుడు కూడా హాకీ ఆడటంతో చిన్నతనం నుంచే ఈ క్రీడతో ఆమెకు విడదీయరాని అనుబంధం ఏర్పడింది. ట్యాక్లింగ్, లాంగ్‌బాల్ తన ప్రధాన బలాలని.. అవకాశం లభించినప్పుడు వాటిని జట్టు విజయానికి ఉపయోగిస్తానని తెలిపింది.

### వేగంతో దాడికి పదును

19 ఏళ్ల సునెలిత టోప్పో భారత దాడికి తన వేగాన్ని జోడించేందుకు సిద్ధమైంది. వింగర్‌గా ప్రత్యర్థి సర్కిల్‌లోకి వేగంగా దూసుకెళ్లి స్ట్రైకర్లకు గోల్ అవకాశాలు సృష్టించడమే తన బాధ్యతగా భావిస్తోంది. శిక్షణలో నేర్చుకున్న అంశాలను మైదానంలో సమర్థంగా అమలు చేసి జట్టుకు కీలకంగా మారాలని ఆమె ఉత్సాహంగా ఉంది.

### అవకాశం ఆలస్యమైనా నమ్మకం కోల్పోవద్దు

అవకాశం రావడానికి సమయం పట్టినా నిరాశ చెందవద్దని శిల్పి దబాస్ యువ క్రీడాకారులకు సూచించింది. నిరంతరం కష్టపడితే ఏదో ఒక రోజు అవకాశం తప్పకుండా తలుపు తడుతుందని పేర్కొంది. సునెలిత కూడా కెరీర్‌లో సవాళ్లు సహజమేనని.. హాకీని వదిలేయాలనిపించే పరిస్థితులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే కష్టానికి తగిన ఫలితం తప్పక లభిస్తుందని చెప్పింది. ప్రపంచకప్ వేదిక ఎంత పెద్దదైనా ఈ ఐదుగురు యువ క్రీడాకారిణుల లక్ష్యం మాత్రం ఒక్కటే. ఇప్పటివరకు చేసిన కష్టాన్ని నమ్ముకోవడం.. సీనియర్ల అనుభవం నుంచి నేర్చుకోవడం.. మైదానంలో భారత్ కోసం తమ వంతు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం. తొలి ప్రపంచకప్‌లోనే తమదైన ముద్ర వేయాలని వారు ఉవ్విళ్లూరుతున్నారు.

## సొంతగడ్డపై కప్ కొట్టడమే నా చివరి కోరిక: డేవిడ్ మిల్లర్



**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది సొంతగడ్డపై జరిగే వన్డే ప్రపంచకప్‌ను గెలిచి కెరీర్‌కు ఘన ముగింపు ఇవ్వాలని దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఆకాంక్షించాడు. 2027 అక్టోబర్–నవంబర్‌లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ప్రపంచకప్‌కు ఆతిథ్యమివ్వనున్నాయి. 37ఏళ్ల మిల్లర్ ఇప్పటికే 178 వన్డేల్లో 4,600కు పైగా పరుగులు సాధించాడు. ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడమే తన ప్రధాన లక్ష్యమని మిల్లర్ చెప్పాడు. సొంతగడ్డపై అభిమానుల సమక్షంలో ప్రపంచకప్‌లో ఆడటం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందని పేర్కొన్నాడు. అప్పటివరకు జట్టులో స్థానం కోసం కష్టపడుతూ, తనవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటానన్నాడు.

### మిడిలార్డర్.. ఫినిషర్‌గానే గర్వం

మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేస్తూ మ్యాచ్‌లను ముగించే పాత్రలో సుదీర్ఘకాలం కొనసాగడం తన కెరీర్‌లో అత్యంత గర్వకారణమని మిల్లర్ తెలిపాడు. పరిస్థితులకు అనుగుణంగా ఆడి ఇన్నింగ్స్‌ను ముగించడం సుదీర్ఘ సాధనతో వచ్చే నైపుణ్యమని చెప్పాడు. 140 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా ఆడిన మిల్లర్.. ఇప్పటికీ తన ఆటలో నేర్చుకుంటూనే ఉన్నానన్నాడు. 2013 ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అజేయంగా చేసిన 101 పరుగులు తనకు అత్యంత ఇష్టమైన ఇన్నింగ్స్ అని మిల్లర్ వెల్లడించాడు. ఒత్తిడిలో ఛేదనకు దిగి చేసిన ఆ శతకం తన కెరీర్‌కు మలుపుతిప్పిందని గుర్తుచేశాడు. ఆస్ట్రేలియాపై దర్బన్‌లో చేసిన అజేయ శతకాన్ని కూడా ఎప్పటికీ గుర్తుంచుకుంటానన్నాడు. ఐపీఎల్‌లో తనకు అత్యంత ఇష్టమైన క్షణం గుజరాత్ టైటాన్స్ అరంగేట్ర సీజన్‌లోనే టైటిల్ సాధించడమని మిల్లర్ చెప్పాడు. మేము ఆడేది గెలవడానికే. గుజరాత్‌తో ఐపీఎల్ టైటిల్ గెలవడం ప్రత్యేకం అని పేర్కొన్నాడు.

## కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నర్

- అతడికి వరుస అవకాశాలివ్వాలి
- జట్టులో స్థిరమైన స్థానం కల్పిస్తే మరింత రాణిస్తాడు: మురళీ కార్తిక్

**న్యూఢిల్లీ:** భారత టెస్టు జట్టులో కుల్దీప్ యాదవ్‌కు వరుసగా అవకాశాలు ఇవ్వాలని మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ సూచించారు. కుల్దీప్ మ్యాచ్ విన్నర్ అయినప్పటికీ తగినంతగా ఆడే అవకాశం దక్కలేదని, జట్టులో తన స్థానం ఖాయమనే నమ్మకం కలిగితే మరింత మెరుగ్గా రాణిస్తాడని అన్నారు. రవీంద్ర జడేజా కెరీర్ చివరి దశలో ఉన్న నేపథ్యంలో శ్రీలంక సిరీస్ భారత స్పిన్ బౌలింగ్‌కు కీలక పరీక్ష కానుందని కార్తిక్ చెప్పారు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత కుల్దీప్ కేవలం ఆరు టెస్టులే ఆడాడని, ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల్లోనూ అతడికి అవకాశం దక్కలేదని గుర్తుచేశారు. కుల్దీప్ బ్యాటింగ్ పరిమితులను పట్టించుకోకుండా అతడిని ప్రధానంగా స్పిన్నర్‌గా చూడాలని కార్తిక్ అన్నారు. 'అతడు అద్భుతమైన బౌలర్, వివిధ దేశాల్లో వికెట్లు తీసిన మ్యాచ్ విన్నర్' అని పేర్కొన్నారు.

### జురెల్‌కే చోటు ఇవ్వాలి

సర్ఫరాజ్ ఖాన్ తిరిగి జట్టులోకి వచ్చినా ధ్రువ్ జురెల్‌నే తుది జట్టులో కొనసాగించాలని కార్తిక్ అభిప్రాయపడ్డారు. సర్ఫరాజ్ తప్పేమీ చేయలేదని, అయితే అతడు ప్రత్యామ్నాయంగా వచ్చాడని చెప్పారు. జురెల్ జట్టు కోరిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాడన్నారు. శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌పై ఆందోళన లేదని కార్తిక్ తెలిపారు. అతడు నాణ్యమైన బ్యాటర్ కాబట్టి పరుగులు సాధిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే తరచూ ఎదురవుతున్న గాయాలు, ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో గిల్ పూర్తి ఫిట్‌గా ఉండటం కీలకమన్నారు. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా చేతిలో 0–2తో సిరీస్ ఓటమి అనంతరం శ్రీలంకతో రెండు టెస్టులు ఆడనుంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌లు ఉన్నాయి.

## కామన్వెల్త్ గోల్డ్.. అస్మితకు ఘన సన్మానం

- రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల నగదు బహుమతి
- అగర్తలలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయింపు



**అగర్తలా:** కామన్వెల్త్ క్రీడల్లో జూడోలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించిన త్రిపుర క్రీడాకారిణి అస్మితా దేకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానం చేసింది. మహిళల 48 కిలోల విభాగంలో కెనడాకు చెందిన హైడీ క్వాక్‌పై ఉత్కంఠభరితమైన గోల్డెన్ స్కోర్ పోరులో విజయం సాధించి అస్మిత స్వర్ణం కైవసం చేసుకుంది. కామన్వెల్త్ క్రీడల్లో జూడో స్వర్ణం సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాణిక్ సాహా అస్మితకు రూ.10 లక్షల చెక్కు అందజేశారు. అగర్తలలో ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం కూడా కేటాయించినట్లు వెల్లడించారు. దక్షిణ త్రిపురలోని ఓ మారుమూల గ్రామం నుంచి అంతర్జాతీయ వేదికపై పతకం సాధించే స్థాయికి అస్మిత ఎదగడం స్ఫూర్తిదాయకమని సీఎం అన్నారు.

### తండ్రి సైకిల్ మెకానిక్.. కూతురు దేశానికి గర్వకారణం

అస్మిత తండ్రి సోనైచరిలో సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తారని, ఎన్నో కష్టాలను అధిగమించి ఆమె ఈ స్థాయికి చేరుకున్నారని సాహా పేర్కొన్నారు. కామన్వెల్త్ క్రీడల అనంతరం ఢిల్లీలో అస్మిత తనను కలిసినప్పుడు అగర్తలలో సొంత ఇల్లు కావాలని కోరిందని, ఇచ్చిన హామీ మేరకు స్థలం కేటాయించామని తెలిపారు. అస్మిత విజయం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సీఎం అన్నారు. రానున్న ఆసియా క్రీడల్లోనూ పతకం సాధించేలా లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలని, డోప్ పరీక్షను దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడల శాఖ మంత్రి టింకు రాయ్, అగర్తల మేయర్ దీపక్ మజుందార్, అర్జున అవార్డు గ్రహీత, జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ తదితరులు పాల్గొన్నారు.





## టాటా సారథ్యానికి చంద్రశేఖరన్ వీడ్కోలు

- పునర్నియామకానికి నిరాకరణ
- 2027 ఫిబ్రవరితో పదవీకాలం పూర్తి
- వారసుడి ఎంపికకు బోర్డుకు విజ్ఞప్తి
- సజావుగా బాధ్యతల బదిలీకి అవకాశం
- టాటా గ్రూప్‌కు దశాబ్దం పాటు సేవలు
- కొత్త చైర్మన్ ఎవరనే దానిపై ఉత్కంఠ





**న్యూఢిల్లీ:** టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తన పదవికి వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత పదవీ కాలం 2027 ఫిబ్రవరి 20తో ముగియనున్న నేపథ్యంలో.. మరోసారి చైర్మన్‌గా కొనసాగేందుకు తనను తాను ప్రతిపాదించుకోబోనని బుధవారం ప్రకటించారు. దీంతో దాదాపు దశాబ్దం పాటు టాటా గ్రూప్‌కు సారథ్యం వహించిన ఆయన ప్రయాణం వచ్చే ఏడాది ముగియనుంది. కొత్త చైర్మన్‌ను వీలైనంత త్వరగా ఎంపిక చేసి, బాధ్యతల బదిలీ సజావుగా జరిగేలా చూడాలని టాటా సన్స్ బోర్డును కోరారు. చంద్రశేఖరన్ పునర్నియామకంపై కొంతకాలంగా టాటా సన్స్ బోర్డులో అనిశ్చితి కొనసాగుతోంది. మరో ఐదేళ్ల పదవీకాలానికి సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లు ఏకగ్రీవంగా ఆయన పేరును సిఫారసు చేసినట్లు చంద్రశేఖరన్ తెలిపారు. టాటా సన్స్ నామినేషన్, రెమ్యునరేషన్ కమిటీతో పాటు బోర్డు కూడా ఈ ప్రతిపాదనకు మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే ఫిబ్రవరి 24న జరిగిన బోర్డు సమావేశంలో ఓ డైరెక్టర్ మద్దతు ఇవ్వకపోవడంతో పునర్నియామకంపై నిర్ణయం నిలిచిపోయినట్లు సమాచారం.

### నోయెల్ టాటాతో విభేదాలే కారణమా?

చంద్రశేఖరన్, టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా మధ్య విభేదాలే పునర్నియామకంపై ప్రతిష్టంభనకు కారణమనే చర్చ టాటా గ్రూప్ వర్గాల్లో సాగుతోంది. 2024లో రతన్ టాటా మరణం తర్వాత నోయెల్ టాటా టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. టాటా సన్స్‌ను భవిష్యత్తులో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయకూడదన్న హామీతోపాటు బోర్డులో ప్రాతినిధ్యం, గ్రూప్ ఐదేళ్ల వ్యూహాత్మక ప్రణాళికపై నోయెల్ టాటా స్పష్టత కోరినట్లు సమాచారం. టాటా సన్స్‌లో వాటా ఉన్న షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ నిష్క్రమణకు సంబంధించిన అంశాలపైనా ఇరువురి మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే టాటా సన్స్ ప్రస్తుతం పలు కీలక వ్యూహాత్మక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నందున భవిష్యత్ నాయకత్వంపై స్పష్టత అవసరమని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. 2027 ఫిబ్రవరి తర్వాత సంస్థను ఎవరు నడిపిస్తారన్న దానిపై ముందుగానే స్పష్టత ఉంటే ఉద్యోగులు, పెట్టుబడిదారులు, భాగస్వాములు, ఇతర వాటాదారులకు విశ్వాసం కలుగుతుందని తెలిపారు. ఈ కారణంగానే పునర్నియామకానికి తనను తాను ప్రతిపాదించుకోకూడదని నిర్ణయించుకున్నట్లు వివరించారు.

### నాలుగు దశాబ్దాల అనుబంధం

1987లో టాటా గ్రూప్‌లో చేరిన చంద్రశేఖరన్.. టీసీఎస్‌లో వివిధ హోదాల్లో పనిచేసి 2009లో ఆ సంస్థ సీఈఓగా ఎదిగారు. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. రతన్ టాటా మధ్యంతర చైర్మన్‌గా కొనసాగిన అనంతరం ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. దాదాపు నాలుగు దశాబ్దాల తన వృత్తి జీవితాన్ని టాటా గ్రూప్‌లోనే గడిపిన చంద్రశేఖరన్.. సంస్థకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

### టెక్ నుంచి విమానయానం వరకు విస్తరణ

చంద్రశేఖరన్ నేతృత్వంలో టాటా గ్రూప్ టెక్నాలజీ, ఆటోమొబైల్, విమానయానం, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాల్లో గణనీయంగా విస్తరించింది. సెమీకండక్టర్లతోపాటు పలు వ్యూహాత్మక రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టింది. టాటా సన్స్ ఆధ్వర్యంలో టీసీఎస్, టాటా మోటార్స్, ఎయిర్ ఇండియా సహా 30కిపైగా కీలక సంస్థలు కొనసాగుతున్నాయి. చంద్రశేఖరన్ నిష్క్రమణ ప్రకటనతో టాటా గ్రూప్ తదుపరి సారథి ఎవరనే దానిపై ఆసక్తి పెరిగింది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉండటంతో కొత్త చైర్మన్ ఎంపికలో ట్రస్ట్స్ పాత్ర కీలకం కానుంది. దాదాపు దశాబ్దం పాటు గ్రూప్‌ను నడిపిన చంద్రశేఖరన్ స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు టాటా గ్రూప్‌లో ప్రధాన చర్చగా మారింది.

## వినియోగదారులకు ఎయిర్‌టెల్ షాక్

- రూ.299 సహా 1.5 జీబీ డేటా ప్లాన్లు రద్దు

**న్యూఢిల్లీ:** భారతీ ఎయిర్‌టెల్ రోజుకు 1.5 జీబీ డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్ అందించే రూ.299, రూ.319, రూ.579, రూ.619, రూ.649 ప్రీపెయిడ్ ప్లాన్లను నిలిపివేసింది. దీంతో రూ.299 ప్లాన్ వినియోగదారులు ఇక రూ.349 ప్యాక్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఫలితంగా రీచార్జ్ వ్యయం దాదాపు 16 శాతం పెరగనుంది. రూ.349 ప్యాక్‌లో అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది. రూ.199, రూ.219 ప్లాన్లలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.

### ఏఆర్‌పీయూ పెంపునకేనా?

వినియోగదారుడి సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) పెంచుకునేందుకే ఈ మార్పులు చేసినట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తక్కువ ధరకు అన్‌లిమిటెడ్ డేటా అందించడం వల్ల ఏఆర్‌పీయూ పెంపునకు పరిమితులు ఏర్పడతాయని ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ గోపాల్ విట్టల్ గతంలో పేర్కొన్నారు. టెలికాం సంస్థలు ఏఆర్‌పీయూపై దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఇతర కంపెనీలు కూడా ఇదే బాట పట్టే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎయిర్‌టెల్ ఏఆర్‌పీయూ ఏడాది క్రితం రూ.250గా ఉండగా, తాజాగా రూ.264కు చేరింది.

## టాటా షేర్ల దెబ్బ.. మార్కెట్లు డీలా!



- వరుసగా రెండో రోజూ నష్టాల్లో సూచీలు
- సెన్సెక్స్ 188 పాయింట్లు.. నిఫ్టీ 35 పాయింట్లు డౌన్
- చంద్రశేఖరన్ నిష్క్రమణ ప్రకటనతో 3.71 శాతం క్షీణించిన టీసీఎస్ షేరు

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడం, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ పదవీకాలం ముగిసిన తర్వాత పునర్నియామకానికి తాను ముందుకు రానని ప్రకటించడంతో టాటా గ్రూప్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్ 187.90 పాయింట్లు (0.24 శాతం) తగ్గి 77,966.35 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 35.75 పాయింట్లు (0.15 శాతం) క్షీణించి 24,435.95 వద్ద స్థిరపడింది. ఆరంభం నుంచే అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న సెన్సెక్స్ ఒక దశలో 656.32 పాయింట్లు కోల్పోయి 77,497.93 స్థాయికి పడిపోయింది. చివరి గంటల్లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో నష్టాలు కొంతమేర తగ్గాయి. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 21 నష్టాల్లో ముగియగా.. ఎనిమిది లాభాల్లో, ఒకటి మార్పులేకుండా ముగిసింది. చంద్రశేఖరన్ ప్రకటనతో టాటా గ్రూప్ షేర్లలో అమ్మకాలు పెరిగాయి. సూచీల్లో కీలకమైన టీసీఎస్ షేరు 3.71 శాతం క్షీణించింది. టాటా స్టీల్‌తోపాటు పలు టాటా గ్రూప్ షేర్లు కూడా నష్టాలను చవిచూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టూబ్రో, ఎటర్నల్, ఇన్ఫోసిస్ తదితర షేర్లు కూడా ప్రధాన నష్టాల్లో నిలిచాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 88.76 డాలర్లకు చేరడం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. ముడిచమురు ధరలు 90 డాలర్ల దిశగా సాగుతుండటంతో ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరగొచ్చన్న ఆందోళన ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. అమెరికా–ఇరాన్ చర్చలు, హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై నెలకొన్న అనిశ్చితి కూడా మార్కెట్‌పై ప్రభావం చూపినట్లు నిపుణులు తెలిపారు.

### బ్యాంకింగ్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు

మరోవైపు ఎస్‌బీఐ, భారతి ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టెలికమ్యూనికేషన్ సూచీ 1.89 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 1.86 శాతం చొప్పున పెరిగాయి. హాస్పిటల్స్ సూచీ 2.87 శాతం, ఫోకస్డ్ ఐటీ 1.55 శాతం, ఐటీ సూచీ 1.41 శాతం చొప్పున నష్టపోయాయి.

## దూసుకెళ్లిన అపోలో లాభాలు

- తొలి త్రైమాసికంలో రూ.610.4 కోట్ల నికర లాభం
- 38.4 శాతం వృద్ధి.. రూ.7,043.5 కోట్లకు చేరిన ఆదాయం
- అన్ని వ్యాపార విభాగాల్లోనూ మెరుగైన పనితీరు

**న్యూఢిల్లీ:** అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) ఆకర్షణీయ ఫలితాలను నమోదు చేసింది. ఏకీకృత ప్రాతిపదికన సంస్థ నికర లాభం 38.4 శాతం పెరిగి రూ.610.4 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.441 కోట్ల నికర లాభం నమోదైంది. ఈ మేరకు సంస్థ బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన నివేదికలో వెల్లడించింది. త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఏకీకృత ఆదాయం 20.6 శాతం పెరిగి రూ.7,043.5 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.5,842.1 కోట్లుగా ఉంది. ఇదే సమయంలో సంస్థ మొత్తం వ్యయాలు రూ.5,313.2 కోట్ల నుంచి రూ.6,306.9 కోట్లకు పెరిగాయి. ఆరోగ్య సేవల విభాగం ఆదాయం గతేడాది తొలి త్రైమాసికంలోని రూ.2,973.8 కోట్ల నుంచి ఈసారి రూ.3,619.5 కోట్లకు పెరిగింది. డిజిటల్ హెల్త్, ఫార్మసీ పంపిణీ విభాగాల ఆదాయం రూ.2,471.9 కోట్ల నుంచి రూ.2,977 కోట్లకు చేరింది. రిటైల్ హెల్త్, డయాగ్నస్టిక్స్ విభాగం ఆదాయం రూ.435.1 కోట్ల నుంచి రూ.499.5 కోట్లకు పెరిగినట్లు అపోలో పేర్కొంది.



# 'జై హనుమాన్'లోకి వామికా గబ్బి

రిషబ్ శెట్టి కథానాయకుడిగా, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'జై హనుమాన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. తేజ సజ్జా–ప్రశాంత్ వర్మ కలయికలో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'హను–మాన్'కు కొనసాగింపుగా ఈ సినిమా రూపొందుతోంది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో రానా దగ్గుబాటి కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో తాజాగా మరో ఆసక్తికరమైన చేరిక చోటుచేసుకున్నట్లు సమాచారం. నటి వామికా గబ్బి 'జై హనుమాన్'లో ఓ కీలక పాత్రను పోషించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'డిసి' సినిమాతో థియేటర్లలో సందడి చేస్తున్న వామికా.. అందులో చంద్ర పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అదే సమయంలో తెలుగు చిత్రసీమలోకి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో అడుగుపెట్టేందుకు ఆమె సిద్ధమవుతున్నట్లు సమాచారం. త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో వామికా గబ్బి చిత్రబృందంతో కలిసి షూటింగ్‌లో పాల్గొంటారని తెలుస్తోంది. ఆధ్యాత్మిక అంశాలను ఫాంటసీ, యాక్షన్ అంశాలతో మేళవిస్తూ ప్రశాంత్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భారతీయ పురాణాల నేపథ్యాన్ని ఆధునిక కథనంతో ముడిపెట్టి భారీ విజువల్స్‌తో సినిమాను రూపొందిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాలో రిషబ్ శెట్టి ఆంజనేయుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం కాగా, రానా దగ్గుబాటి అశ్వత్థామగా ప్రేక్షకులను అలరించనున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పాత్రలతో పాటు వామికా గబ్బి పోషించే పాత్ర ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొత్త షెడ్యూల్ ప్రారంభంతో చిత్రీకరణ మరింత వేగం పుంజుకోనుండటంతో 'జై హనుమాన్'కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పళ్ల బురుసు ఓ సందేశాత్మక చిత్రం

'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇందీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల డా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు.



ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు సంబంధం లేని ఇరుముడి



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

# కలెక్షన్లలో కనకరాజు దూకుడు



మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం డా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

# 'తుడక్కం' మూవీతో మోహన్ లాల్ కుమార్తె అరంగేట్రం



మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# 'ఈఠ'లో శ్రద్ధా కపూర్ న్యూ లుక్



''తుపాను నాట్యం చేయడం చూడాలనుకుంటే.. 'ఈఠ'ను చూడాల్సిందే'' అంటూ ఇటీవల తన రాబోయే చిత్రం ప్రపంచాన్ని పరిచయం చేసిన బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్.. ఇప్పుడు కొత్త విడుదల తేదీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రక్షాబంధన్ సందర్భంగా ఈ నెల 28న థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం తొలుత ప్రకటించింది. అయితే తాజాగా సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా కొత్త విడుదల తేదీని ప్రకటిస్తూ ''తుపానుకు సిద్ధంగా ఉండండి.. ఎందుకంటే 'ఈఠ' డిసెంబరు 4న మీ ముందుకు వస్తోంది'' అంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించింది. దీంతో శ్రద్ధా కపూర్ అభిమానులతో పాటు ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద కళాకారిణి విఠాబాయి జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆమె జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలు, కళారంగంలో ఆమె ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను కథాంశంగా తీసుకుని దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వైవిధ్యమైన కథతో పాటు శ్రద్ధా కపూర్ పాత్ర కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మడాక్స్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజా విడుదల తేదీ ప్రకటనతో అంచనాలు మరింత పెరిగాయి. రక్షాబంధన్ సందర్భంగా రావాల్సిన 'ఈఠ' ఇప్పుడు డిసెంబరు 4న థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.

# డిసెంబర్‌లో ప్రభాస్ వర్సెస్ శ్రద్ధా



రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పీరియాడిక్ వార్ మూవీ 'ఫౌజీ' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను నెలకొల్పింది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రభాస్‌తో గతంలో 'సాహో' చిత్రంలో జోడీగా నటించిన బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ తన తాజా చిత్రం 'ఈఠ'తో ఆయన సినిమాకు పోటీగా నిలవనుంది. ప్రస్తుతం శ్రద్ధా కపూర్ చాలా సెలెక్టివ్‌గా సినిమాలను ఎంచుకుంటోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఈఠ' ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ చిత్రాన్ని తొలుత ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం భావించింది. అయితే యష్ నటించిన 'టాక్సిక్'తో విడుదల తేదీ క్లాష్ అవుతున్న నేపథ్యంలో 'ఈఠ' విడుదలను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో డిసెంబర్ 3న ప్రభాస్ 'ఫౌజీ', డిసెంబర్ 4న శ్రద్ధా కపూర్ 'ఈఠ' వరుసగా థియేటర్లలోకి రానున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ప్రభాస్, శ్రద్ధా కపూర్ గతంలో 'సాహో' చిత్రంలో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు అదే కాంబినేషన్‌కు చెందిన ఇద్దరు తారల సినిమాలు ఒక్కరోజు వ్యవధిలో బాక్సాఫీస్ బరిలోకి దిగుతుండటంతో ఈ పోరు మరింత ఆసక్తికరంగా మారింది. ఒకవైపు పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ క్రేజ్, మరోవైపు బాలీవుడ్‌లో శ్రద్ధా కపూర్‌కు ఉన్న ఫాలోయింగ్ నేపథ్యంలో ఈ రెండు చిత్రాలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి డిసెంబర్‌లో జరగనున్న ఈ ఆసక్తికర బాక్సాఫీస్ పోరులో 'ఫౌజీ', 'ఈఠ' చిత్రాల్లో ఏది ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకుంటుందో, వసూళ్ల పరంగా ఏ సినిమా పైచేయి సాధిస్తుందో చూడాలి.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.